ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శుక్రవారం 07, జులై 2023 16 పేజీలు



## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్‌కి ఘన నివాళులు



16లో...



2లో...

## ఇల్లు ఇచ్చారు.. హక్కు పత్రం.. మరిచారు!

### భద్రాద్రికి డబుల్‌బెడ్‌రూం కలగానే మిగిలిందా ..?

- అర్హత వేలల్లో .. ఇచ్చింది పదుల్లో
- సుమారు 80వేల జనాభా ఉన్న పట్టణంలో ఇచ్చింది కేవలం 88 ఇల్లులే..
- డబుల్‌బెడ్‌రూం లబ్ధిదారులు సంక్షేమ పథకాలకు దూరం...?
- లబ్ధిదారుడు వ్యక్తిగత దరఖాస్తు చేసుకోండి ఇంటి నెంబర్ కేటాయిస్తాం : పంచాయతీ కార్యదర్శి

భద్రాచలం, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన డబుల్ బెడ్‌రూం పథకం రాష్ట్ర వ్యాప్తంగా అనే విమర్శలను ఎదుర్కొంటుంది. భద్రాచలంలో ఈ విమర్శలు మరింత తీవ్రస్థాయిలో ఉన్నాయి. సుమారు 80వేల జనాభా నివసిస్తున్న పట్టణంలో రాష్ట్ర విభజన




2లో...

## మధిర సెగ్మెంట్‌పై రాజకీయ పార్టీల సామాజిక ఎత్తుగడలు

- 'పొంగులేటి'రాకతో జోష్‌లో హస్తం
- 'మాదిగ' ఓట్‌బ్యాంక్‌పై గులాబీ గురి ?
- ఆదిశగా అడుగులేస్తూ వేదికలెక్కుతున్న మాజీ నాయకులు

మధిర, ప్రభాతవార్త

కమ్యూనిష్టుల కంచుకోటగా కాంగ్రెస్‌కు బలమైన కేంద్రంగా దశాబ్దాల కాలం నుండి రాజకీయఛత్రంలో చరిత్రను కలిగి ఉన్న మధిర ప్రాంతంలో 15ఏళ్ళుగా ప్రజలు కాంగ్రెస్‌పార్టీకి అండగా నిలుస్తూ వస్తున్నారు. నాటి రాజకీయ పరిస్థితులు, విలువలకు తిలోదకాలిస్తూ కొనసాగుతున్న 'అధికార' అండను నీడను ఆసరా చేసుకుని నడుస్తున్న రాజీ వ్యవహారాలు ఇటీవలి కాలంలో నిస్వార్ధత స్థానంలో స్వార్ధంను బలీయంగా చేసుకుని నాయకులు పావులుకదుపుతున్నారనేది నిర్వివాదాంశం. ఎవరు ఎప్పుడు ఏపార్టీలో ఉంటారో బద్ధశత్రువుగా ఉన్న వారు మిత్రులుగా మారిపోవడం వంటి పరిస్థితులకు ఏమాత్రం తీసిపోని రాజకీయసూత్రం మేరకు ప్రస్తుతం మధిరలో రాజకీయ పరిస్థితులు మారిపోయాయి. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్ధి భట్టివిక్రమార్క ఓటమికి నూరుశాతం ఇంటింటికి తిరిగి



### గిరిజనులకు నిష్పక్షపాతంగా..

## పట్టాలు

**రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**

**రఘునాథ పాలెం మండల పోడు రైతులకు పట్టాల పంపిణీ**

ఖమ్మం, ప్రభాతవార్త

పోడు భూముల రైతులకు నిష్పక్షపాతంగా పట్టా పాస్ బుక్కులు అందజేస్తున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. గురువారం మంత్రి రఘునాథపాలెం మండల పోడు రైతులకు పట్టాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఏ గ్రామంలో చూసిన ఎకరం 50 లక్షల రూపాయలకు తక్కువ లేదని, ప్రభుత్వం 800 కోట్ల నుండి 1000 కోట్ల రూపాయల విలువ చేసే 1707 ఎకరాల పోడు భూములకు హక్కుదార్లుగా ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. అధికారులు క్షేత్ర పరిశీలన చేసి, గిరిజనులందరికి

2లో...




## నాలుగు నెలల్లో 76 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ల నిర్మాణం పూర్తి చేయాలి

- ఈ ఏడాది చివరి నాటికి 300 మెగావాట్లు చేరుకోవాలి : సింగరేణి సీఎండీ శ్రీధర్

## ఘోర రోడ్డు ప్రమాదం

**స్కూటీని ఢీకొట్టిన లారీ మధిరకు చెందిన దంపతుల మృతి**



మధిర-ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా చిల్లకల్లు ప్రాంతంలో గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో మధిర పట్టణానికి చెందిన సిద్ధంశెట్టి రాధాకృష్ణ అతని భార్య అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు మధిర పట్టణంలోని రామాలయం రోడ్డులో కిరాణా దుకాణాన్ని నిర్వహించుకుంటూ జీవన సాగిస్తున్నారు. గురువారం వీరు స్కూటీపై తమ ఐదేళ్ల కూతురుతో కలిసి వెళ్తున్న సందర్భంగా ఎదురుగా వస్తున్న లారీ ఢీకొనడంతో ప్రమాదం చోటు చేసుకుంది. వీరి కూతురుకు స్వల్ప గాయాలు కావడంతో స్థానికులు ప్రథమ చికిత్స నిర్వహించారు. చిల్లకల్లు పోలీసులు సంఘటన చేరుకొని పంచనామా నిర్వహించి మృతదేహాలను పోస్టుమార్టం జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు గతంలో పట్టణంలోనీ టీవీఎం స్కూల్ ప్రాంతంలో పాన్ షాపు నిర్వహించేవాడు. వీరి మృతితో వారి కుటుంబంలో పట్టణంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# ఇల్లు ఇచ్చారు ... హక్కు పత్రం మరిచారు ..!

(మొదటి పేజీ తరువాయి..)

నాటి నుండి నేటి వరకు అడుగడుగునా అన్యాయం జరుగుతూనే ఉంది. అభివృద్ధికి ఆమడ దూరంలో విసిరేసినట్లు ఉన్న భద్రాచలంలో ఇప్పటి వరకు కేవలం 88 డబుల్‌బెడ్‌రూం ఇండ్లను మాత్రమే లబ్ధిదారులకు ఇచ్చారంటే అతిశయోక్తి కలుగక మానదు. ఈ గృహాల ను కేటాయించి సుమారు 5 సంవత్సరాల పైబడి జరుగుతున్న ఇప్పటి వరకు లబ్ధి దారుల పేరుమీద హక్కు పత్రం కానీ, ఇంటి నెంబర్ కానీ, లబ్ధిదారుడి పేరుపై కరెంటు మీటర్ కానీ కల్పించకపోవడం అధికారుల పనితీరుకు అద్దం పడుతుంది.

సుమారు 5 సంవత్సరాల క్రితం డబుల్‌బెడ్‌రూంల మొదటి విడతలో లబ్ధిదారులకు డబుల్‌బెడ్‌రూంలు కేటాయించిన సమయంలో భద్రాచలం నందు ఏఎంసీ కాలనీ సమీపంలో 88 డబుల్‌బెడ్‌రూంలను నిర్మించి అట్టి నిర్మాణాల ప్రాంతాన్ని స్వయాన రాష్ట్ర ముఖ్య మంత్రి పేరు (కేసీఆర్) కాలనీగా నామకరణం చేస్తూ వేలాది మంది అర్జిదారుల నుండి దివ్యాంగులు, వృద్ధు లు, గిరిజనులు వంటి అర్హతలను మాత్రమే నమూనాగా తీసుకుని కేవలం 88 గృహాలు కేటాయించడం జరిగి ంది. ఈ గృహాలను కేటాయించి సుమారు 5 సంవ త్సరాల పైబడి జరుగుతున్న ఇప్పటి వరకు లబ్ధిదారుల పేరుమీద హక్కు పత్రం కానీ, ఇంటి నెంబర్ కానీ, లబ్ధిదారుడి పేరుపై కరెంటు మీటర్ కానీ కల్పించకపోవడం అధికారుల పనితీరుకు అద్దం పడుతుంది. అనేక పర్యాయాలుగా లబ్ధిదారులు స్వయాన జిల్లా కలెక్టర్‌ను, ప్రజాప్రతినిధులను కలిసి వినతిపత్రాలు సమర్పించినా నేటికి ఎటువంటి హక్కుపత్రం కల్పించకపోవడం అనేక అనుమానాలకు తావిస్తుంది.

**-భద్రాద్రికి డబుల్‌బెడ్‌రూం ఒక కలగానే మిగిలిందా ..?**

భద్రాద్రిలో డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం ఆది నుండి అనేక పురిటి నొప్పులను ఎదుర్కొంటూ కేవలం 88 ఇండ్లను లబ్ధిదారులకు అందజేసి చేతులు దులుపుకున్నారు. మరో 250 ఇల్లులు నిర్మాణం చేపట్టి వివిధ స్థాయిల్లో నిర్మాణాలు ఆగిపోయాయి. రాష్ట్ర వ్యాప్తంగా నిధుల లోటుతో డబుల్‌బెడ్‌రూంలు నిర్మాణం నిలిచిపోయిందని విమర్శలు రావడంతో రాష్ట్ర ప్రభుత్వం స్థానిక కలెక్టర్‌ల నుండి నిధులు కేటాయిస్తూ చర్యలు తీసుకుంది. అందులో భాగంగా భద్రాచలంలోని ప్రస్తుతం 88 ఇల్లులు ఉన్న ప్రాంతంలోనే (కేసీఆర్ కాలనీ) మరో 117 గృహాలను, ఐటిడిఏ వెనుక ప్రాంతంలో ఉన్న మనుబోతుల చెరువు ప్రాంతంలో 133 గృహాలను జిల్లా కలెక్టర్ ప్రత్యేక నిధులతో కేటాయించి పూర్తి చేయాల్సిందిగా గుత్తేదారులను ఆదేశించారు. మరో 250 మంది లబ్ధిదారులు డబుల్‌బెడ్‌రూంలను పొందపోతున్నారని ఆనందం వ్యక్తపరిచే లోపే ఏజెన్సీ నిబంధనల పేరుతో లబ్ధిదారుల ఆశలపై అధికారులు నీళ్ళు చల్లారు. 117 గృహాలను పూర్తి స్థాయిలో నిర్మించి గుత్తేదారుడు అధికారులకు అప్పజెప్పగా ఈ సంవత్సరం జనవరి నెలలో స్వయాన స్థానిక ఎమ్మెల్యే ఆధ్వర్యంలో లబ్ధిదారులకు గృహాలను లాటరీ పద్దతి ద్వారా కేటాయించాలని నిర్ణయించారు. ఆ గ్రామ సభలో లబ్ధిదారుల మొత్తం ఆదివాసీలే కలిగి ఉండడంతో పట్టణంలో నివసిస్తున్న గిరిజనేతరులలో (95 శాతం) ఆగ్రహావేశాలు తన్నుకొచ్చాయి. దీనితో గ్రామసభ నిర్లక్ష్యంగా నిలిపివేసి డబుల్‌బెడ్‌రూంల పంపిణీ వాయిదా వేశారు. నాటి నుండి నేటి వరకు డబుల్‌బెడ్‌రూంల ఊసెత్తని అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు. కానీ లబ్ధిదారులు మాత్రం కొండంత ఆశతో డబుల్‌బెడ్‌రూం ఇళ్ళు కేటాయించమని కాళ్ళు అరిగేలా తిరుగుతూ డబుల్‌బెడ్‌రూం ఒక కళగానే మిగిలిపోయిందని, ఆచరణలో జరిగే సూచనలు ఎక్కడా కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**-అర్హత వేలల్లో .. ఇచ్చింది పదుల్లో**

భద్రాచలం పట్టణంలో సుమారు 80వేల మంది జనాభా నివసిస్తుండగా తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా భద్రాచలం పట్టణంను ఎటు చూసినా సమస్యల వలయం చుట్టుముట్టి ఉన్నాయి. ఒకవైపు ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల సరిహద్దుల వివాదాలు, మరో వైపు డంప్‌యార్డ్ వివాదం, గోదావరి ముంపు ప్రమాదం వంటి ప్రధాన సమస్యలతో పీడిస్తున్నాయి. బంగారు తెలంగాణలో ప్రతి ఒక్కరూ అభివృద్ధి దిశగా ఉండాలని, తలసరి ఆదాయం పెరగాలని ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే ఉంది. అందులో భాగంగా భద్రాచలం పట్టణంలో సుమారు 80వేల జనాభాలో సుమారు 5వేల మంది డబుల్‌బెడ్‌రూంకు అర్హత కలిగిన జాబితాను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులు నివేదిక తయారు చేశారు. కానీ కేవలం ఇప్పటి వరకు 88 మందికి మాత్రమే డబుల్‌బెడ్‌రూం కేటాయించడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఈ విషయంలో కూడా రాష్ట్రం అంతా ఒక ఎత్తు ఉంటే భద్రాచలానికి ఒక విధంగా చిన్నచూపు చూస్తున్నారని రాజకీయ పక్షాలు ఆరోపిస్తున్నాయి.

**-డబుల్‌బెడ్‌రూం లబ్ధిదారులు సంక్షేమ పథకాలకు దూరం ...?**

రాష్ట్ర వ్యాప్తంగా డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కేటాయించేవారు పూర్తి స్థాయిలో సంక్షేమ పథకాలకు అర్హత కలిగినవారే ఉంటారు. అదేవిధంగా భద్రాచలంలో కేసీఆర్ కాలనీగా నామకరణం చేసి కేటాయించిన 88 మంది లబ్దిదారుల్లో దివ్యాంగులు, వితంతువులు, క్యాన్సర్ పేషెంట్లు వీరితో పాటు దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారికే కేటాయించారు. కానీ వారికి ఇళ్లు అయితే ఇచ్చారు కానీ ఎటువంటి హక్కుపత్రం ఇవ్వలేదు. దీనితో ఆ ఇంటిపై పూర్తి హక్కు కల్పించారా .. లేదా అనేది ఐదు సంవత్సరాలైన అనుమానస్పదంగా ఉన్నది. అదేవిధంగా అట్టి ఇండ్లకు కరెంటు మీటర్ కూడా ఎగ్జిక్యూటివ్ ఎలక్ట్రిసిటీ పేరు మీదనే ఏర్పాటు చేయడం జరిగింది. దీనిపై కాలనీ వాసులు అనేక పర్యాయాలు స్థానిక అధికారులను విన్నవించుకున్నా ప్రయోజనం లేకుండా పోయింది. పంచాయతీ అదికారులను ఇంటి నెంబర్ కేటాయించమని, టీఎస్‌ఎన్‌పీడీసీఎల్ వారిని లబ్ధిదారులపై మీటర్లు కేటాయించమని ఎన్ని సార్లు మొర పెట్టుకున్న పట్టించుకోవడం లేదని ఐదు సంవత్సరాల నుండి ప్రభుత్వం ఇచ్చిన ఇంట్లో ఉంటూ పరాయి ఇంట్లో ఉంటున్న పరిస్థితి ఏర్పడిందని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంక్షేమ పథకాల కోసం, పిల్లల చదువులకు కుల, ఆదాయ ధృవీకరణపత్రాల కోసం, పెన్షన్ల వంటి వాటి కొరకు అర్జి చేసుకోవడానికి నివాసపు చిరునామా సమర్పించమని అడుగుతున్నారని, మేము నివసించే ఇంటికి నెంబర్ లేకపోవడంతో ప్రభుత్వం నుండి కానీ, బ్యాంకుల నుండి కానీ, సంక్షేమ పథకాలు, విద్యార్థుల సర్టిఫికేట్లు వంటివి ఏది పొందలేకపోతున్నామని, చివరకు ఆధార్‌తో లింక్ అయిన రేషన్ పొందడం కూడా కష్టతరంగా మారిందని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీలకు 101 యూనిట్లు వరకు ఉచితంగా విద్యుత్ సరఫరా ఇస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం కూడా మాకు అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

స్థానిక అదికారుల నుండి ఎటువంటి స్పందన లేకపోవడంతో సాక్ష్యాత్తు జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో 18.10.2021న అర్జి పెట్టుకోవడం జరిగిందని, అట్టి అర్జిని పరిశీలించిన కలెక్టర్ తక్షణమే లబ్ధిదారులకు హక్కు పత్రాలు ఏర్పాటు చేయమని, ఇంటి నెంబర్‌లు కేటాయించమని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించినా స్థానిక అధికారుల నుండి ఎటువంటి స్పందన లేకపోవడంపై లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి మా కాలనీని సందర్శించి మేము ఎదుర్కొంటున్న సమస్యలను పెద్ద మనస్సుతో అర్థం చేసుకుని హక్కు పత్రాలను అందజేయాలని కోరుతున్నారు.

**-లబ్ధిదారుడు వ్యక్తిగత దరఖాస్తు చేసుకోండి ఇంటి నెంబర్ కేటాయిస్తాం .. పంచాయతీ కార్యదర్శి**

కేసీఆర్ కాలనీ డబుల్‌బెడ్‌రూం లబ్ధిదారుల సమస్యపై స్థానిక పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లును ప్రభాతవార్త వివరణ కోరగా ఈ విధంగా స్పందించారు

కేసీఆర్ కాలనీలో ఉన్న డబుల్‌బెడ్‌రూం లబ్ధిదారులకు ఇప్పటి వరకు ఇంటి నెంబర్ కేటాయించకపోవడం వాస్తవమేనని అన్నారు.

జిల్లా అధికారులకు లబ్ధిదారులు అర్జి చేసుకోవడం, అట్టి అర్జి మా దృష్టికి రావడం జరిగిందని, కానీ లబ్ధిదారులు వ్యక్తిగతంలో దరఖాస్తు చేసుకోమని చెప్పినా ఇంతవరకు ఏ ఒక్కరూ వ్యక్తిగత దరఖాస్తు చేసుకోలేదని అన్నారు.

ఇప్పటికైనా డబుల్‌బెడ్‌రూం అర్హత పొందిన లబ్ధిదారుల జాబితాతో కానీ, అధికారుల నుండి పొందిన హక్కు పత్రంతో కానీ ఆధార్‌కార్డ్ నకలును లబ్ధిదారుడి వ్యక్తిగత ధరఖాస్తుతో జత చేసి పంచాయతీ కార్యాలయంలో సమర్పిస్తే పరిశీలన అనంతరం తక్షణమే ఇంటి నెంబర్ కేటాయిస్తామని అన్నారు. ఇప్పటి వరకు కాలనీ వాసులు సమూహంగా వచ్చి ఇంటి నెంబర్ కేటాయించమని అడుగుతున్నారే తప్ప సరైన హక్కు పత్రాలతో వ్యక్తి గత ధరఖాస్తు చేసుకున్న వారు ఎవ్వరూ లేరని నిబంధనల ప్రకారం ఏ ఒక్కరూ ధరఖాస్తు చేసుకున్నా తక్షణమే ఇంటి నెంబర్ కేటాయించడం జరుగుతుందని అన్నారు.

# మధిర సెగ్మెంట్‌పై రాజకీయపార్టీల సామాజిక ఎత్తుగడలు

(మొదటి పేజీ తరువాయి..)

ప్రచారం చేసిన పొంగులేటిశ్రీనివాసరెడ్డి కాంగ్రెస్‌గూటికి చేరడం, ఆయన ఆనాడు బలపరిచిన బీఆర్ఎస్ ప్రత్యర్థిగా మారడం తో రాజకీయసమీకరణలే కాదు సామాజిక ఓటుబ్యాంకు బదలాయింపు కూడా హస్తంకు బాసటగా మారుతుందన్న వాదనలున్నాయి. ఈక్రమంలో జిల్లాలో గెలుపు గుర్రాలను సిద్ధం చేసే పనిలో పడిన గులాబీ దళపతి సిఎం కెసిఆర్ ఉమ్మడి జిల్లాలోని పదినియోజకవర్గాలపై 'ఇంటిలిజెన్స్' నివేదికలను సిద్దంచేసుకుంటున్నారని సమాచారం. ఇప్పటికే జిల్లాలోని నియోజకవర్గాలను ఎంపి నామానాగేశ్వరరావు, రాజ్యసభసభ్యులు బండిపార్థసారధి, వద్దిరాజు రవిచంద్రలకు బాద్యతలను పంచిన అధినేత అభ్యర్థుల చిట్టాను తయారుచేసే పనిలో తలమునకైనట్లు సమాచారం. ఖమ్మం జిల్లా రాజకీయాల్లో తెలంగాణ రాష్టం ఏర్పడిన తరువాత జరిగిన రెండు ఎన్నికల్లో ఘోరమైన ఫలితాలను చవిచూసిన గులాబీపార్టీ ప్రతిపక్షపార్టీల శాసనసభ్యులను తనఖాతాలో వేసుకుని ప్రజలిచ్చిన తీర్పుకు భిన్నంగా అధికారాన్ని కొనసాగించింది. కాగా ప్రస్తుతం జిల్లాలో జరుగబోయే ఎన్నికలు కాంగ్రెస్,బిఆర్ఎస్‌లకు ప్రతిష్టాత్మకం అవడంతో ప్రస్తుతం సిట్టింగ్‌లుగా ఉన్న వారికి సీట్ల కేటాయింపుపై అధినేత వ్యూహం మార్చినట్లు తెలిసింది. 2018లో అంతంతమాత్రంగానే వ్యూహాలను పన్నడంలో విఫలమైన కాంగ్రెస్ రాష్టవ్యాప్తంగా బొక్కాబోర్లాపడగా, కర్నాటక ఎన్నికల ఫలితాలు, రెండేళ్ళనుండే కాంగ్రెస్‌పార్టీ తీసుకున్న నిర్ణయాత్మక ఎత్తుగడలు, అధినాయకత్వం రాహుల్‌గాంధి,ప్రియాంకగాంధీల పర్యవేక్షణ,పర్యటనలు, బిజెపి, బిఆర్ఎస్‌లలో అసంతృప్తులను పార్టీలోకి ఆహ్వానించడం 'ఎన్నికలకు ముందునుండే ప్రజల్లోకి మ్యానిఫెస్టోను రైతు,యూత్,ఆదరణ డిక్లరేషన్‌లను ప్రకటిస్తూ తెలంగాణను ఇచ్చిన పార్టీగా వేస్తున్న అడుగులు ప్రజల్లో చర్చకు, పార్టీ క్యాడర్లో జోష్‌ను పెంచుతున్నాయనడంలో సందేహం లేదు. ఊహించని విధంగా ఉమ్మడిఖమ్మం జిల్లాలో బలమైన నాయకునిగా మాస్‌లీడర్‌గా ఉన్న మాజీ ఎంపి పొంగులేటిశ్రీనివాసరెడ్డి, ఆయన అనుచరగణం పార్టీలో చేరడంతో కొత్త జోష్‌తో హస్తం అడుగులేస్తున్నది. ఈ పరిణామాలను ముందుగానే అంచనావేసిన ' రాజకీయ చాణక్యుడు' సిఎం కెసిఆర్ ఉమ్మడి ఖమ్మం జిల్లాపై తనదైన ఆలోచనలతో సామాజిక,ఆర్థిక,ప్రజల్లో ఉన్న గుర్తింపు,పార్టీలో నిర్వహించిన పదవులు,లోకల్ నాన్‌లోకల్, గతంలో అభ్యర్థిగా పోటీ చేసి ఉంటే వచ్చిన ఓట్లు, ఓటమికి గల కారణాలు, గతంలో ప్రస్తుతం సదరు నాయకునిపై ప్రజల్లో ఉన్న అభిప్రాయాలు, పార్టీ శ్రేణుల్లో ఉన్న అభిప్రాయాలు, ఆదాయ స్థితి తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని నివేదికలను తెప్పించుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇటీవలి కాలంలో ప్రతినియోజకవర్గంలో స్వతంత్ర సర్వే యంత్రాంగాలు కూడా అధికారపార్టీ కిందనే సర్వేలు చేయడం దీనిలో ఒకబాగంగా చెప్పవచ్చు.

**మధిరలో 'మాదిగ'ల ఓట్‌బ్యాంక్ పై గులాబీ గురి :**

ప్రజాప్రతినిధిగా ఎమ్మెల్సీగా, ఆతరువాత కాంగ్రెస్‌శాసనసభ్యునిగా 2009నుండి మూడు పర్యాయాలు కొనసాగుతున్న సిఎల్‌పినేత భట్టివిక్రమార్క వివాదరహితునిగా, ప్రజాసమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించడంతో పాటు మధిర అభివృద్దిలో,అభివృద్ధికై కృషిచేసే నేతగా పేరుంది. ఒక దళిత(మాల)సామాజికవర్గానికి చెందిన ఈయన కాంగ్రెస్‌పార్టీలో ఉన్నత పదవులను పొంది కాలం కలిసివస్తే రాష్టానికి సిఎం అయ్యే యోగ్యతకలిగిన వ్యక్తిగా ప్రజల్లో గుర్తింపు ఉంది. దీనికి తోడు ఆయన ఇటీవలి నిర్వహించిన పీపుల్స్‌మార్చ్ పాదయాత్ర రాష్టనేతగా మరింత గుర్తింపునిచ్చిందనడంలో సందేహం లేదు. కాంగ్రెస్‌పార్టీ ఎప్పటిలాగే జిల్లాలో గెలుపును మధిరనుండే ప్రారంభిస్తుందన్న ముందస్తుసర్వేల నివేదికలకు 'పొంగులేటి'రాక మరింత బలాన్ని చేకూర్చిందని చెప్పవచ్చు. మారుతున్న రాజకీయపరిణామాలు ఇతర ప్రతికూల అంశాలను ధీటుగా ఎదుర్కొనేందుకు అన్ని అస్త్రాలను వినియోగించాలన్న గులాబీ అధినేత వ్యూహంలో బాగంగా మధిర నియోజకవర్గంలో అత్యధిక ఓట్‌బ్యాంక్ కలిగిన మాదిగ సామాజికవర్గం ఓట్లకు గాలం వేయాలన్న తలంపుకు సిద్ధమైనట్లు సమాచారం. గత ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు దూరమైన మాదిగ సామాజికవర్గం, కమ్మసామాజికవర్గాన్ని తమవైపు తిప్పుకోవాలన్న ఆలోచన లో ఇదో అంశం మాత్రమే. దీంతో ఇప్పటివరకు పార్టీలోనే ఉంటూ అణగదొక్కబడినట్లుగా ఉంటూ వస్తున్న ఆసామాజికవర్గానికి చెందిన నాయకులు తిరిగి వేదికలపై కనపడుతున్నారు. కొందరైతే ప్రత్యర్థి పార్టీలపై వేధికలపై అవకాశం వస్తే విమర్శలు చేస్తుండడం మధిరలో కనిపిస్తున్నది. మధిర మున్సిపాలిటీలో కీలకబాద్యతలు నిర్వహించిన నాయకులు ఎప్పటినుండో అవకాశం అందివస్తే తాన అభ్యర్థిత్వం ప్రతిపాదించేలా మాజీ,ప్రస్తుత ప్రజాప్రతినిధులతో సన్నిహితంగా వ్యవహరిస్తూ ఎమ్మెల్యే టిక్కెట్‌పై పెద్దలాబీయింగ్ చేసుకుంటూ వస్తున్నారన్న ప్రచారం 2020నుండే బలంగా ఉంది. పొత్తుల ఎత్తుగడలలో బాగంగా వామపక్షపార్టీ సిపిఎం కూడా ఒకవేళ తామడిగే స్థానాలలో బాగంగా మధిరను దక్కించుకుంటే ఈసామాజికవర్గం ఓట్లను ఒడిసి పట్టుకునే విధంగా ఇప్పటికే ఆదిశగా పరోక్షంగా మాలఅభ్యర్థి ఇతనే అనేలా బూత్‌స్థాయిలో ప్రచారార్భాటాలను ముమ్మరం చేయడం గమనార్హం. 'ఒడలుబండ్లు కావచ్చు బండ్లు ఒడలు కావచ్చునన్న' ఆలోచన మేరకు అధినేత ఆలోచనలు వీరి ఆశలకు జీవంపోస్తున్నాయని చెప్పవచ్చు. గతంలో ఎప్పుడూ మాదిగలకు దక్కని అవకాశాన్ని వారికి కల్పించి, గులాబీ గెలుపుబాటలో మధిరను జతచేయాలనుకున్న అధినేత సామాజిక వ్యూహం నిజమే అయితే ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న మాదిగలు ఒకేవేధికపైకి వచ్చి ఈ ఆలోచనలకు గట్టిపునాదివేసేందుకు లాబీయింగ్‌తో పావులుకదిపే అవకాశం మెండుగా ఉంది.

# గిరిజనులకు నిష్పక్షపాతంగా పట్టాలు

(మొదటి పేజీ తరువాయి..)

న్యాయం చేయాలని మంచి మనసుతో చర్యలు తీసుకున్నారని అన్నారు. గ్రామ సభలు కేవలం గిరిజనులా కాదా అనేది చూశారని, అందరు గిరిజనులకు నిష్పక్షపాతంగా పట్టా పాస్ బుక్కులు అందజేశారని ఆయన తెలిపారు. పట్టా ద్వారా చాలా లాభాలు ఉన్నాయని ఆయన అన్నారు. వారం లోపల ఎకరానికి రెండు సార్లు 5 వేల రూపాయల చొప్పున రూ. 10 వేలు రైతు బంధు, ఒకవేళ దురదృష్టవశాత్తు మరణిస్తే రూ. 5 లక్షల రైతుభీమా, గిరివికాసం పథకం కింద సబ్సిడీ బోర్లు, ఉచిత కరంట్, బ్యాంక్ ఋణాలు, ఎరువులు, విత్తనాలు అన్ని ఫలాలు అందుతాయని ఆయన తెలిపారు. పట్టాలు ధరణి లో పొందుపర్చినట్లు, పిల్లలకు ఇవ్వవచ్చని, పోడు భూముల పట్టాలు ఉన్న వారికి రాజకీయ పదవులు వస్తాయని మంత్రి అన్నారు. ప్రభుత్వం 75 వేల కోట్ల రూపాయలు రైతు బంధు కింద రైతుల ఖాతాలకు నేరుగా జమ అయినట్లు, ఉచిత విద్యుత్ ఇచ్చి వ్యవసాయానికి ప్రభుత్వం దన్నుగా నిలిచిందని ఆయన తెలిపారు. మొక్కజొన్న కు కనీస మద్దతు ధర ఇచ్చి ప్రభుత్వం కొనుగోలు చేసిందని, ఖమ్మం ఖానాపురం హావేలి మెయిన్ రోడ్ లో నిర్మించే వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్లో రఘునాథపాలెం మండల రైతులకు తాము పండించిన కూరగాయలు అమ్ముకోవడానికి అవకాశం ఇస్తామని ఆయన అన్నారు. కార్యక్రమంలో జెడ్పి చైర్మన్ లింగాల కమలరాజ్ మాట్లాడుతూ, పట్టా రైతులకు అందే ప్రయోజనాలన్ని పోడు భూముల రైతులకు అందుతాయని అన్నారు. గిరిజన తండాలు, గూడెం లను ప్రభుత్వం గ్రామ పంచాయతీలుగా మార్చి, గిరిజనులకు స్వయం పాలన కల్పించిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి మాట్లాడుతూ, రఘునాథపాలెం మండలంలో 673 మందికి 1707.12 ఎకరాలకు పోడు భూముల పట్టాలు పంపిణీకి సిద్ధం చేసినట్లు తెలిపారు. గత నెల 30 న 195 మందికి పట్టాల పంపిణీ చేయగా, నేడు మిగిలిన 478 మందికి పంపిణీ చేపట్టినట్లు ఆమె అన్నారు. పోడు భూముల పట్టాలతో రైతుబంధు, రైతుభీమా, గిరివికాసం అన్ని ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని అన్నారు. 16 గిరిజన గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అభివృద్ధి నిధుల క్రింద గ్రామ పంచాయతీ భవనాలు మా మంజూరు అయ్యాయన్నారు. పోడు పట్టాల హక్కులతోపాటు, బాధ్యతలు ఉన్నాయని, అడవుల పరిరక్షణ చేయాలని, సమస్యలు వుంటే దృష్టికి తేవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రఘునాథపాలెం ఎంపిపి గౌరీ, ఎంపిడిఓ రామకృష్ణ, ఆత్మ కమిటీ చైర్మన్ లక్ష్మ, వైస్ ఎంపిపి గుత్తా రవి, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పండితాపురం ఘర్షణ ఘటనలో పది మంది అరెస్ట్

కామేపల్లి, జూలై 6 (ప్రభాతవార్త): కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో ఇటీవల జరిగిన ఘర్షణ, దాడి ఘటనలో 10మందిని సింగరేణి రూరల్ సీఐ నూనె వెంకటేశ్వర్లు సారథ్యంలో అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపించిన్నట్లు ఎస్సై అన్నం కిరణ్‌కుమార్ గురువారం తెలిపారు. బీఆర్ఎస్ వర్గీయులపై దాడికి పాల్పడిన కాంగ్రెస్ వర్గీయులు మేకల లక్ష్మీనారాయణ, బండి సాయి, బండి ఉపేందర్, బండి ఉపేంద్ర, బండి సమ్మక్క, బండి లక్ష్మీ నరసు, బండి ఎల్లయ్య, బండి నాగరాజు, బండి నాగేంద్రబాబు, జలగం శ్రీనులను అరెస్ట్ చేసి రిమాండ్‌కి పంపించిన్నట్లు తెలిపారు. బిఆర్ఎస్‌కు చెందిన చల్ల శశికుమార్, చల్ల రవిపై దాడికి పాల్పడి తీవ్రంగా గాయపరిచినందుకు వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపించిన్నట్లు వెల్లడించారు.

# గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

## : బొప్పని పద్మ

కేతేపల్లి, జూలై 6, (ప్రభాతవార్త): ఎండ్ల తరబడి వెట్టిచాకిరి చేస్తున్న గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల రాష్ట్ర కన్వీనర్ బొప్పని పద్మ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కేతేపల్లి మండల కేంద్రంలో గ్రామపంచాయితీ కార్మికులు ధర్నాలు పాల్గొని వారి ఉద్దేశించి ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం లో గ్రామాలను శుభ్రంగా ఉంచుతూ ప్రజ ఆరోగ్యాలను కాపాడడంలో గ్రామంలో పట్టి ఉన్న మలినాన్ని శుభ్రం చేస్తూ ప్రజల్ని రక్షించ డంలో కీలక పాత్ర పోషిస్తున్న గ్రామ పంచాయితీ కార్మికులు సరైన వేతనాలు లేక అర్థ ఆకలితో అలమటిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కెసిఆర్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం రాగానే అధికారంలోకి వచ్చిన వెంటనే కాంట్రాక్టింగ్ ఔట్‌సోర్సింగ్ వెట్టిచాకిరిలో ఉన్న ఉద్యోగులందర్నీ పర్మినెంట్ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి తొమ్మిదున్నర సంవత్సరాలు గడుస్తున్న నేటికి వారి సమస్యలను పరిష్కరించక పోగా వారికి ఉద్యోగ భద్రత లేదని అన్నారు. ముఖ్యంగా ప్రమోషన్లు ఇవ్వాలని పర్మినెంట్ చేయాలని కోరారు. ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మల్టీపర్పస్ విధానము రద్దు చేస్తూ వారి జీవితాలకు రక్షణ కల్పించి ఎన్నికల్లో ఇచ్చిన కెసిఆర్ వాగ్దానాలను నిలబెట్టు కోవాలని వారి సమస్య లను పరిష్కరించకుంటే రాష్ట్ర వ్యాప్తం గా పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని గ్రామపంచాయితీ కార్మికుల్ని నిర్లక్ష్యం చేస్తే గ్రామాల్లో సమస్యలు పెరిగిపోతాయని గత ప్రభుత్వానికి పట్టిన గతి ఈ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు బొజ్జ వెంకులు, జిల్లా ప్రధానకార్యదర్శి నారీ ఐలయ్య, సంఘం నాయకులు జెఏసి మండల అధ్యక్షులు ఏ కోటయ్య, ప్రధాన కార్యదర్శి ఈ ఆశీర్వాదం, కోశాధికారి యం. సైదులు, లింగయ్య, వెంకటయ్య, రాములు, శ్రీను, మల్లేషం, లింగమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాలు నచ్చి బిఆర్ఎస్‌లో చేరిక

## నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

## కొప్పోలు గ్రామంలో 50 కుటుంబాలు చేరిక

కేతేపల్లి, జూలై 6, (ప్రభాతవార్త): రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు నచ్చి వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బిఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. కేతేపల్లి మండలం కొప్పోలు గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన 50 కటుంబాలు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బిఆర్ఎస్‌లో గురువారం చేరారు. గ్రామంలో రూ. 10లక్షల రూపాయలతో నిర్మించనున్న డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమం అభివృద్ధిలో రాష్ట్రం దేశానికే మార్గదర్శనీయమని పేర్కొన్నారు. సిఎం కెసిఆర్ పాలన రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు సంతోషముగ ఉన్నారన్నారు. పార్టీలో చేరిన వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో దుర్గం శ్రవన్‌కుమార్, దోరేపల్లి ప్రశాంత్, బచ్చలకూరి అనిల్, బచ్చలకూరి భాస్కర్, చెడుపల్లియేసు, దోరేపల్లి బుచ్చయ్య, నక్కల నాగార్జున, ఎస్.కె. నాగుల్‌మీరా, చలకాని సైదులు, ఆలకుంట్ల నరేష్ ఉన్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, జెడ్పిటిసి బొప్పని స్వర్ణ లత సురేష్, మండలపార్టీ అధ్యక్షులు మారం వెంకట్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు బంటు మహేందర్, సర్పంచ్ చింతమల్ల అశ్విన్ రాజ్, కప్పల చిరంజీవి, కొమిరిశెట్టి నరేష్, మట్టిపల్లి నాగరాజు, ఆలకుంట్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

చండూరు,6జూలై,(ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల సమస్యలు పరిష్కారంలో నిర్లక్ష వైఖరి ప్రదర్శిస్తోందని టిపిఆర్‌ఏ జిల్లా అధ్యక్షులు నూకల జగదీష్ అన్నారు. పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటి తీర్మానం మేరకు రాష్ట్ర వ్యాప్త మూడుదశల పోరాట కార్యక్రమంలో భాగంగా టాప్రా ఆధ్వర్యంలో గురువారం చండూరులోని ఎస్‌టివో కార్యాలయం ముందు పెన్షనర్లు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఉప కోశాధికారికి మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ ప్రతి నెల 1వ తేదీన పెన్షన్ చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న డిఏలను విడుదల చేయాలని, మధ్యంతర భృతి, హెల్త్ స్కీంకింద కార్పోరేట్ ఆసుపత్రులలో వైద్యం, ఈపిఎస్ పెన్షనర్లకు ఆసరా పెన్షన్ మంజూరు చేయాలని, ప్రతి జిల్లాలో వెల్నెస్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా మెడికల్ అలవెన్స్ పెంచాలని, స్పెషల్ టీచర్ల సర్వీస్ కాలానికి ఇంక్రిమెంట్లు, పిఎఫ్ఆర్‌డిఏ రద్దు, పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, గ్రాట్యుటి 20ల రూపాయలు 2016నుండి అమలుచేయాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి శ్యాంసుందర్ మాట్లాడుతూ పెన్షనర్ల జీనవ భృతిపై ఆదాయపన్ను రద్దుచేయాలని, కోల్ మైనింగ్ పెన్షనర్లకు పెన్షన్ 15వేలుగా నిర్ణయించి డిఆర్‌లు అమలు వర్తింపజేయాలని కేంద్ర ప్రభుత్వం పెన్షన్‌దారులకు అదనపు పెన్షన్ చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చండూరు టాప్రా కన్వీనర్ కట్ల జగన్నాథం, జిల్లా గౌరవాధ్యక్షులు కుకుడాల గోవర్ధన్, నల్లగొండ డివిజన్ గౌరవాధ్యక్షులు గుండాల భిక్షమయ్య, జిల్లా నాయకులు ఎ.కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.


# మోహన్‌రెడ్డి మృతి బాధాకరం

## ...ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చందంపేట,6జూలై,(ప్రభాతవార్త): చందంపేట మండలం పోల్తేపల్లి గ్రామానికి చెందిన పల్లా మోహన్‌రెడ్డి మృతి బాధాకరం అని దేవరకొండ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం మండలంలోని పోలేపల్లి గ్రామంలో మోహన్‌రెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఎమ్మెల్యే వారిలో మనో ధైర్యాన్ని నింపారు. మోహన్‌రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దొందేటి మల్లారెడ్డి, రైతుబంధు అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, రమావత్‌హ మోహన్ కృష్ణ, వగిళ్ల మహేష్, గన్నెబోయిన మల్లేష్‌యాదవ్, విఠల్ రెడ్డి, రమేష్, శోభన్, కుమార్, పెద్దలు, బొద్దుపల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## అటవీ ప్రాంతంలో కంటైనర్ బోల్తా



అశ్వారావుపేట రూరల్, జూలై 7 (ప్రభాతవార్త): మండల పరిధిలోని ఆసుపాక- నందిపాడు గ్రామ మధ్య అటవీ ప్రాంతంలో గురువారం తెల్లవారుజామున ఓ భారీ కంటైనర్ బోల్తా పడింది. రాజమండ్రి వైపు వెళ్తున్న ఈ వాహనం మలుపు వద్ద అదుపుతప్పి బోల్తా పడింది. లారీ డ్రైవర్ స్వల్ప గాయాలతో బయట పడ్డాడు. కాగా ఆ సమయంలో అటువైపుగా ఎటువంటి వాహనాలు రాక పోవడంత ప్రమాదం తప్పింది.

## ఒడ్డుగూడెం పంచాయతీ నూతన భవనం ఆవిష్కరణ

ఇల్లెందు రూరల్, జూలై 6 - (ప్రభాతవార్త): మండలంలోని ఒడ్డుగూడెం గ్రామ పంచాయతీ జిల్లాలోని ఉత్తమ గ్రామ పంచాయతీగా అవార్డు తీసుకున్న సందర్భంగా కలెక్టర్ అనుదీప్ సహకారంతో రూ. 20 లక్షల వ్యయంతో నూతన పంచాయతీ కార్యాలయ భవనం ఏర్పాటు చేశారు. నూతనంగా నిర్మించిన ఈ భవనాన్ని ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పూనెం లింగమ్మ, శేషగిరి, బానోత్ రమేష్, నాగరాజు, కృష్ణయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బెల్టు షాపుల వద్ద డిపాజిట్ తీసుకోవడం ప్రభుత్వ నిబంధనలా

ముదిగొండ, జూలై 6, (ప్రభాతవార్త): మద్యం దుకాణదారులు బెల్ట్ షాపు దుకాణాదారుల వద్ద డిపాజిట్ తీసుకోవడం, బెల్ట్ షాపుల్లో మద్యం ఎక్కువ ధరలకు అమ్మడం, ప్రభుత్వ నిబంధనలా లేదా అక్రమ వ్యాపారామ అంటూ మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ప్రజా ప్రతినిధులు ధ్వజమెత్తారు. గురువారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ సామినేని హరిప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.... మండలంలో గ్రామాల్లో 20 నుండి 30 బెల్ట్ షాపులు ఉన్నాయని మధ్యాహ్నం దుకాణాదారులు బెల్ట్ షాప్ యజమానుల వద్ద డిపాజిట్ తీసుకొని ఎమ్మార్పీ ధరకంటే అధిక ధరలకు బెల్ట్ షాప్ దుకాణాదారులకు విక్రయించడంతో బెల్ట్ షాపుల్లో మద్యం అధిక ధరలకు విక్రయిస్తున్నారని బెల్ట్ షాపులను నియంత్రించాలని అబ్కారీ అధికారులను ప్రజా ప్రతినిధులు నిలదీశారు. గత సంవత్సరం అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు చేపట్టిన రైతులకుప్రభుత్వం ఇస్తామని చెప్పిన ప్రోత్సాహకం అందించాలని వ్యవసాయ అధికారులను ప్రజా ప్రతినిధులు అధికారులను ప్రశ్నించారు. ఈ సమావేశానికి పూర్తి స్థాయిలో అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరు కాకపోవడంతో సమావేశం సాదాసీదాగా కొనసాగింది. ప్రస్తుతం మండలంలో గ్రామాల్లో ఉన్న సమస్యలు పరిష్కరించాల్సిన ఆర్ అండ్ బి, ఎన్ఎస్‌పి అధికారులు సమావేశానికి గైరాజరయ్యారు.



## కమ్యూనిటీ హాల్ సాధన కమిటీ అన్నదానం

తల్లాడ, జూలై 06, (ప్రభాతవార్త): అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ సాధనా కమిటీ ఆధ్వర్యంలో గురు వారం మధ్యాహ్న భోజనం పథకాన్ని అగ్రికల్చర్ ఎఈఒ గురుమూర్తి ప్రారంభించారు. పేద ప్రజల ఆకలి తీర్చటం గొప్ప పని అని అభినందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు ఆశీర్వాదం, ఉపాధ్యక్షులు కాంపల్లి రాము, గౌరవ అధ్యక్షులు, వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి మేడా బసవయ్య, సంయుక్త కార్యదర్శి శ్రీను, అద్దంకి ప్రసాద్, గొల్లమందల సురేష్, కమిటి సభ్యులు పాల్గొన్నారు.






## పొందెం వీరయ్యను కలిసిన మాజీ ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, జూలై06:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీసీసీ అధ్యక్షులు, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్యను భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం పినపాక మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం



వెంకటేశ్వర్లు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఇటీవలనే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, పీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్యను మర్యాద పూర్వకంగా కలిసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకలు డాక్టర్ తెల్లం వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులు నిరవధిక సమ్మె ప్రారంభం

అశ్వాపురం,జూలై06,ప్రభాతవార్త.



పంచాయతీ కార్మికుల సంఘం రాష్ట్రకమిటి పిలుపుమేరకు తమ న్యాయమైన డిమాండ్ల సాధనకోసం గురువారం మండలకేంద్రంలో 24పంచాయతీల కార్మికులు విధులను బహిష్కరించి సమ్మె చేపట్టారు.సమ్మెను సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గద్దల శ్రీనివాసరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధులు నిర్వర్తిస్తున్న పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని,ట్రెజరీ ద్వారా జీతాలు చెల్లించాలని, జీఓ నెంబర్ 60ప్రకారం కార్మికులకు నెలకు 15600రూపాయలు, కారోబార్, బిల్ కలెక్టర్లకు 19500రూపాయలు చెల్లించాలని, విధి నిర్వహణలో మరణించిన కార్మికుడికి 10లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేసియా చెల్లించి, మృతుని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని,ఈపీఎఫ్,ప్రమాదబీమా వర్తింపజేయాలని, 8గంటల పని విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## చినుకు పడితే చిత్తడే

అశ్వాపురం,జూలై06,ప్రభాతవార్త.

అశ్వాపురంలోని టిడిపి సెంటర్ నుండి కాలువబజార్ వరకు చినుకు పడితే చిత్తడిగా మారడంతో బాటసారుల కష్టాలు వర్ణనాతీతం.తుఫాను కారణంగా రెండురోజులుగా వర్షాలు కురుస్తున్న నేపధ్యంలో గుంతలమయంగా రోడ్డుపై నీరు నిలిచిపోవడంతో ఎటువైపు వెళ్ళాలో అర్ధంకాక ద్విచక్ర వాహనదారులు,పాదచారులు,స్కూలు పిల్లలు నానా తంటాలు పడుతున్నారు.స్వాతంత్ర్యం వచ్చి 75యేండ్లయినా మండలకేంద్రంలో ఇలాంటి దుర్భర పరిస్థితిని చూడటం బాధాకరమని,మమ్ముల్ని పట్టించుకునే నాధుడే లేడని స్థానిక ప్రజలు వాపోతున్నారు.మల్లమ్మ సెంటర్‌లో స్కూలు పిల్లలు మునిగిపోయే పరిస్థితి వున్నందున రహదారికి ఇరువైపులా వున్న ప్రజలు చేయిచేయి కలిపి రహదారిని బాగు చేసుకుంటామని తెలియజేస్తున్నారు.

# నెరవేరిన ఆదివాసీల దశాబ్దాల కల

### -ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం కేసీఆర్

పినపాక,జూలై06,ప్రభాతవార్త.

ఎన్నో యేండ్లుగా పోడు భూమి పట్టాలకోసం ఎదురుచూస్తున్న గిరిజనులకు ఇచ్చిన హామీ సీఎం కేసీఆర్ నిలబెట్టుకున్నారని ప్రభుత్వవిప్ ,పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు అన్నారు.గురువారం ఏడూళ్ళబయ్యారం క్రాస్‌రోడ్డులో వున్న జివిఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటుచేసిన పోడుభూములకు పట్టాదారు పుస్తకాలు పంపిణీ కార్య క్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కార్యక్రమానికి హాజరవుతున్న రేగాకు ఆదివాసీలు,మహిళలు పూలవర్షంతో ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మండలంలోని 15పంచాయతీలకు చెందిన 1304పోడు రైతులకు 2569ఎకరాలకు పోడుపట్టాలను అర్హులైన లబ్దిదారులకు అందజేశారు.అనంతరం రేగా మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధికోసం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారని,ఎన్నో యేండ్లుగా ఎదురుచూస్తున్న గిరిజనుల కలను కేసీఆర్



సాకారం చేశారన్నారు. పోడుపట్టాలు పొందినవారికి రైతుబంధు,రైతుబీమా వర్తిస్తుందని తెలిపారు. భవిష్యత్తులో అడవులను నరకవద్దని,పట్టాలుపొందిన భూములను సాగు చేసుకుంటూ ఆర్ధిక పురోగతిని సాధించాలన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మనరాష్ట్రంలో రైతుబంధు, రైతుబీమా, కళ్యాణలక్ష్మి, షాదిముబారక్,కేసీఆర్ కిట్లు, వ్యవసాయరంగానికి ఉచితంగా 24గంటల విద్యుత్, అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో భాగంగా 24మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుమ్మడి గాంధీ, ఆత్మకమిటి చైర్మన్ పొనుగోటి భద్రయ్య, ప్రాధమిక వ్యవసాయ సహకారసంఘం అధ్యక్షుడు రవిశేఖర్,ఉపాధ్యక్షుడు వెంకటరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పగడాల సతీష్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు సత్తిబాబు,రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు దొడ్డ శ్రీనివాసరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కోలేటి భవానిశంకర్, దాట్ల వాసుబాబు,రాయల సత్యనారాయణ, బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, తహశీల్దార్ ప్రసాద్,ఎంపీడీఓ చంద్రశేఖర్,ఎంపీఓ వెంకటేశ్వరరావు,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### - మణుగూరులో కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు

మణుగూరు, ప్రభాతవార్త, జూలై06:



అన్ని వర్గాల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన గురువారం మణుగూరు హానుమాన్ ఫంక్షన్ హాల్ నందు కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. 40 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణీ చేసినట్లు, సుమారు రూ. 40లక్షల పైచిలుకు విలువగల చెక్కులు ఇవ్వడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నారని అన్నారు. కళ్యాణలక్ష్మి పథకం తీసుకువచ్చి ప్రతి కుటుంబానికి పెద్దన్నలాగా ఉన్నారని ఆయన అన్నారు.

## సల్లంగా చూడు తల్లి

### -మణుగూరులో బోనమెత్తారు

మణుగూరు, ప్రభాతవార్త, జూలై06:




మణుగూరు మండలం అన్నారం గ్రామంలో గురువారం అషాడ మాసం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. దానధర్మ ట్రస్టు చైర్మన్ గంటా రాధ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు బోనమెత్తుకుని డప్పుచప్పుళ్లతో ఊరేగింపుగా ముత్యాలమ్మతల్లి అమ్మవారి ఆలయానికి చేరుకుని అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలు అందరూ సల్లంగా ఉండాలని, అందరికీఆ అమ్మవారి ఆశీర్వాదాలు, దీవనలు ఉండాలని కోరుకున్నారు.తొలుత తరలివచ్చిన మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు రమాదేవి, పింకీ, లక్ష్మి, శ్యామల, గంటా శ్రీను, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు గాజుల పూర్ణచందర్‌రావు, మీరా హుస్సేన్, అడబాల నాగేశ్వరరావు, ముత్తంశెట్టి నాగేశ్వరరావు, కంముజు చంద్రమోహాన్, బేతంచర్ల వెంకటేశ్వరరావు, వి. నాగేశ్వరరావు, శ్రీనివాస్, కొమ్ము డప్పు వాయిద్యాల కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా గొల్లపెల్లి

నెల్లికుదురు, జూలై 6, ప్రభాతవార్త

కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షునిగా మండలంలోని శ్రీరామగిరి గ్రామానికి చెందిన గొల్లపెల్లి ప్రభాకర్ గౌడ్‌ను ఏకగ్రీవంగా నియామకం చేసినట్లు టిపిసిసి వర్కింగ్ అధ్యక్షులు ఓ ప్రకటనలో తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో పార్టీ మండల అధికార ప్రతినిధి కుమ్మరికుంట్ల మౌనేందర్‌తోపాటు పలువురితో కలిసి విలేకరుల సమావేశంలో నూతనంగా ఎన్నికైన గొల్లపెల్లి ప్రభాకర్ మాట్లాడుతూ...తాను పార్టీలో క్రీయాశీలంగా ఉంటూ కాంగ్రేస్ పార్టీకి చేసిన సేవలను గుర్తించిన మాజీ కేంద్రమంత్రి బలరాంనాయక్ అశీస్సులతో పిసిసి ఉపాధ్యక్షులు వేం నరేందర్‌రెడ్డి,డిసిసి అధ్యక్షులు భరత్‌చందర్‌రెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు ఎదెళ్ళ యాదవరెడ్డి,మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లుల సహాకారంతో నాకు ఈ పదవి ఇవ్వడం పట్ల అనందంగా ఉన్నామని,నాకు ఈ పదవి రావడానికి సహాకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. రాబోవు ఎన్నికల్లో మండలంలో కాంగ్రేస్ జెండా ఎగురవేయడానికి ఆహోర్నిషలు పనిచేస్తూ పార్టీని బలోపేతం చేయడానికి కృషిచేస్తామన్నారు.అనంతరం పార్టీ నాయకులు ప్రభాకర్‌ను శాలువాలతో సన్మానించగా,అంతకు ముందు పార్టీ నాయకులు బాణాసంచా కాల్చి,మీఠాయిలు పంపిణీ చేశారు. పార్టీ నాయకులు నెల్లికుదురు గ్రామశాఖ అధ్యక్షులు రత్నపురం యాకన్న, కిసాన్‌సెల్ మండల అధ్యక్షులు సలుగు పూర్ణచందర్, ఓబిసి సెల్ మండల అధ్యక్షులు వరిపెల్లి పూర్ణచందర్, ఎచ్ మల్లేష్,గడ్డం అరుణ్‌కుమార్,కిషన్ నాయక్,పయ్యావుల బిక్షం,నర్సయ్య,ఆకుల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మధిర సీఐ మురళి బదిలీ



## నూతన సీఐగా జే. వసంత్‌కుమార్

*మధిర, జులై 07, ప్రభాతవార్త*

మధిర పోలీస్ సబ్ ఇన్స్‌పెక్టర్ వడ్డేపల్లి మురళి బదిలీ అయ్యారు. ఈయనను ఇన్స్‌పెక్టర్ ఆఫ్ జనరల్ కార్యాలయానికి అటాచ్ వేశారు. ఐజి కార్యాలయంలో పనిచేస్తున్న జే. వసంత్‌కుమార్‌కు పోస్టింగ్ ఇచ్చారు. కరోనా సమయంలో విధుల్లో చేరిన మురళి నాటి పరిస్థితులకు అనుకూలంగా ప్రజలను అప్రమత్తం చేస్తూ ప్రభుత్వ ఆదేశిత విధి నిర్వహణ బాధ్యతలను నిర్వహించారు. అంతరాష్ట్ర సరిహద్దుగా సర్కిల్ ప్రాంతంలో శాంతిభద్రతలు, అసాంఘీక కార్యకలాపాలు, నేర సంబంధం విషయాలు నిషేధిత మాదకద్రవ్యాల నియంత్రణ చర్యల్లో కట్టుదిట్టమైన పర్యవేక్షణను నిర్వహించారు. సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓలు సిబ్బందితో నిత్యం సమన్వయంతో బాధ్యతలు నిర్వహించేలా పర్యవేక్షణ చేయటం ద్వారా మధిర సర్కిల్ జిల్లాలో కేసుల నమోదుతో పాటు కోర్టుల్లో కేసుల పురోగతి రికవరీలు తదితర అంశాలలో అగ్రభాగాన నిలిచేందుకు కృషిచేశారు. పారదర్శకమైన విధి నిర్వహణలతో అన్ని వర్గాల ప్రజలకు ఫ్రెండ్లీ పోలీసింగ్ ద్వారా చట్ట పరిధిలో న్యాయం జరిగేందుకు చర్యలు తీసుకున్నారు. అన్ని వర్గాల ప్రజలతో పాటు రాజకీయ పార్టీల నాయకులను చట్టపరిధిలో సమస్యలపై సమన్వయం చేయటంతో బాథ్యాతయుతమైన పాత్రను మురళీ నిర్వహించారు. మధిర సర్కిల్ కార్యాలయాన్ని మధిర రూరల్ పోలీస్ స్టేషన్ భవన నిర్మాణాన్ని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పూర్తి చేసి స్ఫూర్తిగా నిలిచారు. ఈయన స్థానంలో మధిరకు రానున్న జే. వసంత్‌కుమార్ మధిర రూరల్ ఎస్సైగా ఈ ప్రాంతంలో పనిచేసిన అనుభవం కలిగి ఉన్నారు.




## సమ్మె బాట పట్టిన పంచాయతీ కార్మికులు

### సంఘీభావం ప్రకటించిన డాక్టర్ వాసిరెడ్డి

*మధిర, జులై 07, ప్రభాతవార్త*

తమను రెగ్యులర్ ఉద్యోగులుగా పరిగణించడంతో పాటు కనీస వేతనాన్ని చెల్లించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంఆ గ్రామపంచాయితీ కార్మికులు, ఉద్యోగులు గురువారం నుండి సమ్మె బాట పట్టారు. కార్యక్రమంలో భాగంగా మధిర నియోజకవర్గంలో, ఎంపిడిఓ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరసన దీక్షా శిబిరాన్ని రాష్ట్ర టిడిపి అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథంతో పాటు నాయకులు సంఘీభావం ప్రకటించారు. కార్మికుల డిమాండ్లను పరిశీలించి, తక్షణమే సమ్మె విరమించే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకుడు చేకూరి



శేఖర్‌బాబు, టిడిపి మధిర టౌన్ కన్వీనర్ మల్లాది హనుమంతరావు, ఐటిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేమూరి సునీల్, టిడిపి రూరల్ మండల అధ్యక్షుడు మార్నిడి పుల్లారావు, ఐటిడిపి బాధ్యుడు అనుమోలు సతీష్, పంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ జలాల పరిరక్షణ మనందరి బాధ్యత

*బోనకల్ ప్రభాతవార్త:*



భూగర్భ జలాల పరిరక్షణ మనందరి బాధ్యత అని బోనకల్ సర్పంచ్ భూక్య సైదా నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని బోనకల్ గ్రామపంచాయతీలో ప్రధాన కూడలి ప్రాంతంలోని మంచినీటి పంపుల చుట్టూ జరుగుతున్న ఇంకుడు గుంతల నిర్మాణ పనులను బుధవారం ఆయన పరిశీలించారు. సర్పంచ్ భూక్య సైదా నాయక్ మాట్లాడుతూ.. రోజు రోజుకూ అడుగంటుతున్న భూగర్భ జలాలను కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఇండ్ల పరిసరాల్లో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకుని రాబోయే వర్షాకాలంలో ప్రతి వర్షపు చుక్కను ఒడిసి పట్టి భూగర్భ జలాల పెంపుకు కృషి చేయాలని ప్రజలను ఆయన కోరారు. గ్రామంలోని ప్రజలు తమ ఇంటి పరిసర ప్రాంతాలలో ఇంకుడు గుంటలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా పారిశుధ్యం లేకుండా ఉంటుందని, దీంతో ఆరోగ్య సమస్యలను అరికట్టవచ్చునన్నారు. గ్రామంలోని ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వర్షాకాలంలో పలు వ్యాధులు ఉన్నందున ప్రజలు జాగ్రత్తలు వహించాలన్నారు. గ్రామంలోని ప్రజలు ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తేవాలని తద్వారా పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

## ఐక్యంగా సంఘాన్ని బలోపేతం చేసుకుందాం

*కోదాడ టౌన్, జూలై 6 ప్రభాతవార్త*

సభ్యులందరి సహకారంతోనే సంఘం అభివృద్ధి బాటలో పయనిస్తుందని విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతరామయ్య అన్నారు. గురువారం పట్టణంలోని పెన్షనర్స్ భవనంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ప్రధమ వార్షికోత్సవ సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. కోదాడ విశ్రాంత ఉద్యోగులు సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ కోదాడను రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిపేందుకు సభ్యులందరూ కృషి చేయాలన్నారు. విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా 2022-23 సంవత్సరానికి గాను జమా ఖర్చుల వివరాలను చదివి వినిపించగా సభ్యులందరూ చప్పట్లు కొట్టి ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం సంఘ అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి యర్రంశెట్టి లక్ష్మీనర్సయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు, జిల్లా కార్యదర్శి విద్యాసాగర్‌రావు, చిగురుపాటి వరప్రసాద్, ఎం. వెంకటేశ్వరరావు, రఘు, గడ్డం నర్సయ్య, శోభారాణి, సోమయ్య, చంద్రయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## హోల్డ్‌లో పెట్టిన రైతుల అకౌంట్‌లను రిలీజ్ చేయాలి

*అనంతగిరి, జూలై 6 ప్రభాతవార్త*

తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతులకు ఆసరాగా రైతుబంధు పథకాన్ని తీసుకురావడం జరిగింది. ఇందులో భాగంగా కేవలం నేరుగా రైతుకు అందుబాటులో ఉండే విధంగా వారి అకౌంట్‌లో ఇట్టి రైతుబంధు పథకం ద్వారా ఎకరాకు రూ. 5 వేల చొప్పున పెట్టుబడి సాయం కింద తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. అయినప్పటికీ ఇట్టి రైతుబంధు ద్వారా వచ్చిన పెట్టుబడి మొత్తాన్ని బ్యాంకు వారు వారి అవసరాల నిమిత్తం అనగా వివిధ లోన్ల కోసమని రైతులు సాయం కింద తీసుకున్న వాటి కింద వడ్డీల కింద జమ చేయడం జరుగుతుందని, రైతులకు అందాల్సిన పెట్టుబడి సాయం కేవలం వారి అవసరాలకు మరలా తిరిగి అకౌంట్‌లను హోల్డ్‌లో పెట్టి రైతులకు సాయం అందకుండా చేస్తుందని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇస్తూ రైతులకు మేలు చేకూర్చే విధంగా ఇట్టి పెట్టుబడి సాయంను నేరుగా వారికి ఇచ్చేటట్లుగా పూర్తి ఆదేశాలు జారీ చేయాలని తెలంగాణ రైతులు కోరుతూ బ్యాంకర్లను స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని మండల పరిధిలోని తెల్లబండ తండాకు చెందిన గుగులోతు బోడక అన్నారు. ఈ విషయమై ఎస్‌బిఐ బ్యాంకు మేనేజర్‌ను వివరణ కోరగా ఆమె ఎవరో తెలియదని, నేడు బ్యాంకుకు వచ్చి తెలుసుకోవాలని వారు కోరారు.

## నిరవధిక సమ్మెకి దిగిన పంచాయతీ సిబ్బంది



*ముదిగొండ, జూలై 6, ప్రభాతవార్త :*

తమ సమస్యలను పరిష్కరించాలని నిరవధిక సమ్మెకు దిగిన గ్రామ పంచాయితీ సిబ్బంది ముదిగొండ తహశీల్దార్ కార్యాలయం ఎదుట పంచాయితీ ఉద్యోగ, కార్మిక సంఘాలు జేఏసీ ఆధ్వర్యంలో మండలానికి చెందిన పంచాయితీ సిబ్బంది సమ్మెలో పాల్గొన్నారు. తహశీల్దార్ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ప్రభుత్వం తమ డిమాండ్లను అమలు చేయాలని ర్యాలీని నిర్వహిం చారు. గ్రామ పంచాయితీ సిబ్బంది అందరినీ పర్మినెంట్ చేయాలని వారికి ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించాలని వారు కోరారు. కనీస వేతనంగా సిబ్బందికి రూ. 19వేలు వేతనం చెల్లించి, కారోబార్, బిల్ కలెక్టర్‌లను సహాయ కార్యదర్శులుగా నియమించాలన్నారు. మల్టీ పర్సన్ వర్కర్ విధానాన్ని రద్దు చేసి, తమను యధావిధిగా కొనసాగించాలని, ప్రమాదవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగితే రూ. 10లక్షల పరిమారం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఇవి కాక ఉన్న పలు డిమాండ్లను కూడా అమలు చేసి వరకు ఈ నిరవధిక సమ్మెను విమరించేది లేదని వారు తేల్చిచెప్పారు. ఈ సమ్మెలో అధ్యక్షులు ఇరుకు వెంకటేశ్వర్లు, హసిన్, జాలరామయ్య, బోడ్డు శ్రీహరి, గిడుగు నాగేశ్వరరావు, బంక నాగరాజు, ఇరుకు రాము, వీరస్వామి,శ్రీను, రవి,లింగయ్య పాల్గొన్నారు.

## 8న కెఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళా

*కోదాడ రూరల్, జూలై 6 ప్రభాతవార్త*

స్థానిక కెఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 8వ తేదీన వివిధ సాఫ్ట్‌వేర్ కంపెనీలు డెలైట్, కాప్ జెమిని, టిసిఎస్, విప్రోలలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల కోసం, బ్యాంకింగ్ ఉద్యోగల కోసం హెచ్ఎస్‌బిసి మోర్గాన్ స్టేట్ స్ట్రీట్‌లో ఉద్యోగాల కొరకు జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎం. నాగు గురువారం తెలిపారు. ఈ ఉద్యోగాలకు కనీసం 50 శాతం మార్కులు కలిగి ఉన్న బిటెక్, డిగ్రీ పూర్తి చేసుకున్న, చివరి సంవత్సరం చదువుతున్న విదా ్యర్థులు అర్హులన్నారు. అభ్యర్థులు 26 స ంవత్సరాలకు మించి వయస్సు మించి ఉండకూడదని తెలిపారు. జీతం ప్యాకేజి ఏడాదికి రూ. 3 లక్షల నుండి 8 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. ఈ నెల 10వ తేదీన డాక్టర్ రెడ్డ్డీస్ ల్యాబ్‌లో ఉద్యోగాల కోసం బిఎస్‌సిలో కెమిస్ట్రీ ఒక సబ్జెక్టుగా(బిజెడ్‌సి లేదా ఎంపిసి) ఉండి బిఎస్‌సి పూర్తి చేసుకున్న వారు అర్హులన్నారు. జీతం ఏడాదికి రూ. 2.10 లక్షలు ప్యాకేజి ఉంటుందని, లక్ష రూపాయల ఇన్స్యూరెన్స్ సదుపాయం ఉంటుందన్నారు.

## ఉద్యోగ భద్రత కోసం సమ్మె



*బోనకల్ ప్రభాతవార్త:*

మండల పరిధిలోని గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు స్థానిక మండల పరిషత్ కార్యాయలం ఎదురుగా సమ్మె ప్రారంభించారు. వారు తమ ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని, మినిమం బేసిక్ శాలరీ అమలు పరచాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 7 లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని, ప్రమాదంలో ఏ కార్మికుడైన చనిపోతే అతని కుటుంబానికి రూ.10లక్షల నష్టపరిహారం చెల్లించాలని, బోనకల్ మండల పరిషత్ కార్యాలయం ఎదుట సమ్మెకు దిగారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ కార్మికులు అంతటి రమేష్, రవి, సిఐటియు మండల అధ్యక్షులు వీరబాబు మండలంలోని పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## పేద వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్



*మధిర, జులై 07, ప్రభాతవార్త*

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, తొలి ఉప ప్రధానమంత్రి, సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషిచేసిన సంఘ సంస్కర్త, సమ సమాజ స్థాపనకై కృషి చేసిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని గురువారం కాంగ్రెస్ ఘనంగా నిర్వహించింది. మండల కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు సూరిశెట్టి కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పట్టణ అధ్యక్షుడు మిర్యాల రమణ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కర్నాటి రామారావు, పారుపల్లి విజయ్‌కుమార్,టివి రెడ్డి, మువ్వ విజయ్‌బాబు, దార బాలరాజు, తూమాటి నవీన్‌రెడ్డి, కోరంపల్లి చంటి, బిట్ర ఉద్దంటయ్య, బోలెద్దు రాజేంద్ర, కోట నాగరాజు, రామారావు, మోదుగు బాబు, కోట డేవిడ్, మాగం ప్రసాద్, బండారి నరసింహారావు, ఆదిమూలం శ్రీనివాసరావు, షేక్ గౌసుద్దీన్, పుట్ట పుల్లారావు పాల్గొన్నారు.




# అంగరంగ వైభవంగా పోడు పట్టాల పంపిణీ

- మండల కేంద్రంలో పండుగ వాతావరణం
- పోడు పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వనమా

లక్ష్మీదేవిపల్లి, జూలై 6 - ప్రభాతవార్త: అంగరంగ వైభవంగా గిరిజనుల నృత్యాల మధ్య కన్నుల విందుగా సుమారు 1200 మందికి పోడు పట్టాలను ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పంపిణీ చేశారు. డప్పువాయిద్యాల మధ్య కార్యకర్తల నినాదాలతో సభా ప్రాంగణం మార్మోగింది. వేలాది మంది గిరిజనులు, కార్యకర్తలు భారీ ప్రదర్శన నిర్వహించి వనమాను పూలు జల్లుతో సభా ప్రాంగణానికి తీసుకొచ్చారు. వనమాకు



బ్రహ్మరథం పట్టిన గిరిజనులు, గిరిజనుల కళ్ళల్లో వెలుగులు చూసి ఉప్పొంగిన వనమా, గిరిజనులతో కలిసి ఆయన నృత్యం చేశారు. తన ఆనందానికి హద్దు లేదని, పోడుఏ పట్టాలని గిరిజనులకు ఇచ్చి వారి రుణం తీర్చుకుంటున్నామని, కేసీఆర్ కారణజన్ముడని, పోడు పట్టాలతో ప్రతిపక్షాల నోర్లు మూతపడ్డాయన్నారు. రాష్ట్రంలో4 లక్షల ఎకరాలకు పోడు పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని, పోడు పట్టాల కోసం ఎన్నో పోరాటాలు చేశానని, చివరికి తమ కుటుంబంపై కేసులు కూడా నమోదు చేశారని, అయినా వెనకడుగు వేయలేదన్నారు. కొత్తగూడెం నియోజకవర్గాన్ని ప్రగతి పథంలోనడిపిస్తున్నా ఎవరెన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా, తుదిశ్వాస వరకు ప్రజా సేవలోనే ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఎంపీపీలు భూక్యా సోనా, బదావత్ శాంతి, ఎంఆర్‌వో నాగరాజు, ఎంపీడీవో రమేష్, ఎంపీవో శ్రీనివాసరావు, ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, సొసైటీ వైస్ చైర్మన్ కూచిపూడి జగన్, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు కొల్లు పద్మ, బాబురావు, జక్కుల సుందర్‌లు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయండి

- సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా

కొత్తగూడెం మున్సిపాలిటీ, జూలై 6 - ప్రభాతవార్త:



గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం ప్రకటించిన జీవో ప్రకారం వేతనాలు చెల్లించి వారి శ్రమను గౌరవించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డిమాండ్ల పరిష్కారం కోరుతూ పంచాయతీ వర్కర్స్ యూనియన్స్ జేఏసీ చేపట్టిన నిరవధిక సమ్మె సందర్భంగా బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన నిరసన శిబిరాన్ని తొలిరోజు గురువారం ఆయన సందర్శించారు. సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశన్నంటుతునన ప్రస్తుత పరిస్థితుల్లో శ్రమను నమ్ముకున్న పంచాయతీ కార్మికులకు ఆ శ్రమను తగిన ఫలితం లభించక దుర్భర జీవితం గడుపుతున్నారని అన్నారు. వేతన జీవోను అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం చేస్తోందని, క్రమబద్దీకరణ హామీని విస్మరించి కార్మికులను మోసం చేశారని అన్నారు. చట్టపరమైన హక్కులు, సౌకర్యాలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నయీం ఖురేషి, గుత్తుల సత్యనారాయణ, వై.శ్రీనివాసరెడ్డి, రేసు ఎల్లమ్మ, వాసిరెడ్డి మురళి తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాల పిల్లలకు ఫిజియోథెరపీ పరీక్షలు

లక్ష్మీదేవిపల్లి, జూలై 6 - ప్రభాతవార్త:



మండలంలోని శ్రీనగర్‌కాలనీ పంచాయతీలోని ఇందిరానగర్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు అనుబంధంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక అవసరాల పిల్లల కేంద్రం భవితలో ఈ రోజు ఫిజియోథెరపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ రకాల సమస్యలతో బాధపడుతున్న ప్రత్యేక అవసరాల పిల్లలకు ఫిజియోథెరపిస్టు రూతమ్మ ఫిజియోథెరపీ చేశారు. హెచ్ఎం జ్యోతిరాణి, భవిత కేంద్రం టీచర్లు జానకీ, స్వప్న, కేర్ టేకర్ రాధిక, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బడుగు,బలహీన వర్గాల ఆశాకిరణం కొమ్మాల్‌రెడ్డి

నెల్లికుదురు, జూలై 6, ప్రభాతవార్త

బడుగు,బలహీన వర్గాల సంక్షేమానికి అనునిత్యం కృషిచేసిన మండల ంలోని పార్వతమ్మ గూడెం గ్రామానికి చెందిన ఆశా కిరణం ఎదెళ్ళ కొమ్మాల్‌రెడ్డి మా తండ్రి కావడం నాకెంతో గర్వంగా ఉందని డిసిసి ఉపాధ్యక్షులు ఎదెళ్ళ యాదవ రెడ్డి అన్నారు. గురువారం ఆయన స్వగృహం పార్వతమ్మగూడెంలో క్రీ.శే కొమ్మాల్‌రెడ్డి 31వ వర్ధంతి వేడుకను బంధువులు,గ్రామస్తులు,కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా నిర్వహించారు.

## మారుమూల గ్రామాల్లో సమస్యలు కోకొల్లలు

- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

లక్ష్మీదేవిపల్లి, జూలై 6 - ప్రభాతవార్త:



మారుమూల గ్రామాల్లో సమస్యలు కోకొల్లలు ఉన్నాయని, అయినా స్థానిక ఎమ్మెల్యే వాటిని పరిష్కరించకుండా బీరాలు పలుకుతున్నారని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. నియోజకవర్గంలోని మారుమూల గ్రామాల్లో ప్రజలు కనీస సౌకర్యాలు లేకుండా అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మండలంలోని రేగళ్ల గ్రామంలోని హరియాతండాలో ఇంటింటికీ బీఎస్పీ కార్యక్రమంలో భాగంగా గురువారం ఆయన గ్రామంలో పర్యటించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హరియాతండాలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని అన్నారు. గ్రామాల్లో విద్యుత్ వెలుగులను అందించాలని వీధి దీపాలను సైతం లేవని, వాటిని ఏర్పాటు చేయడంలో అధికారులు విఫలమయ్యారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ధరావత్ లక్ష్మణ్, తులసి, వెంకన్న, రాంసింగ్, నిర్మల, భూక్యా కమిలి పాల్గొన్నారు.

## రైతులను చల్లంగా చూడండి తల్లి

- పాత పాల్వంచ రైతులు బోనాలు, ప్రత్యేక పూజలు
- పూజల్లో పాల్గొన్న డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల

పాల్వంచ, జూలై 6 - ప్రభాతవార్త: రైతులను చల్లంగా చూడాలని వర్షాలు బాగా కురవాలని, పంటలు బాగా పండి గిట్టుబాటు ధరలు లభించాలని వేడుకుంటూ పాత పాల్వంచలోని రైతులు ప్రత్యేక పూజలు చేశారు. గురువారం ఉదయం మహిళలు బోనాలు ఎత్తుకొని బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఊరేగింపుగా రైతులు పాత పాల్వంచలోని ముత్యాలమ్మ గుడి వెంకమ్మ తల్లి గుడి, మైసమ్మ తల్లి గుడి, చింతలచెరువు కట్టమీద అమ్మవారి దేవాలయంలో పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, కొత్వాల సత్యనారాయణ, ముత్యాల రమణమూర్తి, గుండు యాదయ్య, నరసింహారావు, వర్ధబోయిన ప్రసాద్,లోగాని రామకృష్ణ, మదార్, కరీం, లోగాని రాంబాబు, బొందిల రాంబాబు పాల్గొన్నారు.



## మోడల్ స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశాలకు ఎంపికలు

పాల్వంచ, జూలై 6 - ప్రభాతవార్త:



గిరిజన సంక్షేమశాఖ ఐటీడీఏ బీసీఎం పరిధిలో నిర్వహించబడుతున్న మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసానిలో 2023-24 సంవత్సరంలో 6 నుంచి 9వ తరగతుల ఇంగ్లీష్ మీడియంలో బ్యాక్‌లాగ్ సీట్ల భర్తీ కోసం ఈ నెల 1వ తేదీన బ్యాటరీ టెస్టు ద్వారా ఎంపికలు నిర్వహించారు. ఈ టెస్టులు 9 అంశాల్లో ఐటీడీఏ బీసీఎం పరిధిలో పని చేయుచున్న వ్యాయామ ఉపాధ్యాయులు డాక్టర్ వీరు నాయక్, వెంకటేశ్వర్లు, శ్రీ నగేష్, మోతీలాల్, వెంకన్న, రాంబాబుల ద్వారా ఎంపికలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం చందు, పీడీలు పాల్గొన్నారు.

## పాల్వంచ పోస్టుమెట్రిక్ బాలికల వసతి గృహంలో వాస్తవాలను కప్పి పెడుతున్న అధికారులు

- పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సంధ్య, పృధ్వీ

పాల్వంచ, జూలై 6 - ప్రభాతవార్త: పాల్వంచ పోస్టు మెట్రిక్ బాలికల వసతి గృహంలో మహిళా వార్డెన్ భర్త తరచూ వసతి గృహంలోనే ఉంటూ నిబంధనలను ఉల్లంఘించడమే కాకుండా విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని వచ్చిన వార్తల విషయాలను పరిశీలన చేసేందుకు వెళ్లిన అధికారులు విషయాలను తప్పుదారి పట్టిస్తూ వాస్తవాలను కప్పిపుచ్చుతున్నారని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కే.సంధ్య, కాంపాటి పృధ్వీలు ఆరోపించారు. విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే గిరిజన ఆశ్రమాల్లో ఇలాంటి దుర్ఘటనలు వెలుగులోకి రావడం ఐటీడీఏ అధికారుల వైఫల్యమేనని అన్నారు. ఎందుకంటే మహిళా విద్యార్థి నీల వసతి గృహంలో మహిళా వార్డెన్ల భర్తలే చెలామణి అవుతున్న విషయాలు అధికారులకు తెలిసినా పట్టీ పట్టనట్లు వ్యవహరించడం మూలంగా విద్యార్థినీల పట్ల వారి ప్రవర్తన అసభ్యకర విషయాలు బయటపడుతున్నాయని, ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు వాస్తవ విషయాలు వెలుగులోకి రానీయకుండా విద్యార్థులతో అబద్దపు సాక్షాలు చెప్పిస్తూ విద్యార్థులను బ్లాక్ మెయిల్ చేస్తున్న సంఘటనలు అనేకం ఉన్నాయని అన్నారు. విద్యార్థి సంఘాల నుంచి అనేక ఫిర్యాదులు పోయినా అధికారులు పెడచెవున పెట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాల్వంచ పోస్టు మెట్రిక్ వసతి గృహంలో వార్డెన్ భర్త వసతి గృహంలోనే ఎందుకు ఉంటున్నాడని ప్రశ్నించారు. వందలమంది విద్యార్థుల్లో వారికి జరిగిన అవమానం ఎవరు బయటకు చెప్పుకోలేరనే ధీమాతో కొంతమంది ఇలా ప్రవర్తిస్తున్నారని, వీటిని నియంత్రించాల్సిన అధికారులు నిద్రపోవడం వల్లనే వసతి గృహాల్లో ఇవి మళ్లీ మళ్లీ పునరావృతం అవుతున్నాయని అన్నారు. తక్షణమే వాస్తవ విషయాలను పరిశీలన చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.




# గ్రామ పంచాయతీ కార్మికుల పట్ల రాష్ట్రం ప్రభుత్వం వివక్ష

**- కార్మిక సంఘాల జేఏసీ నాయకులు**



*కొత్తగూడెం టౌన్, జూలై 6 - (ప్రభాతవార్త):* గ్రామ పంచాయతీ కార్మికులతో వెట్టిచాకిరీ చేయించుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించడంలో వివక్షత ప్రదర్శిస్తోందని కార్మిక సంఘాల జేఏసీ నాయకులు ఆరోపించారు. డిమాండ్ల పరిష్కారం కోరుతూ కార్మిక సంఘాల జేఏసీ పిలుపు మేరకు కార్మికులు గురువారం నుంచి విధులు బహిష్కరించి నిరవధిక సమ్మెకు పూనుకున్నారు. సమ్మె సందర్భంగా జిల్లా కేంద్రమైన కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లో లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి మండలాలు పంచాయతీ కార్మికులకు ఉమ్మడి నిరసన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని ప్రారంభించిన నాయకులు కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. కనీస వేతనాలు అమలు చేయాలని ప్రజా స్వామ్య పద్ధతిలో ఎన్నో ఉద్యమాలు నిర్వహించినప్పటికీ తెలంగాణ ప్రభుత్వం ఆ ఉద్యమాల పట్ల నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. గ్రామీణ ప్రాంతంలో పారిశుద్ధ్య నిర్వహణ, ప్రజలకు కనీస అవసరాలు తీరుస్తున్న కార్మికులకు చట్టబద్ధమైన వేతనాలు అమలు చేయకుండా వారి శ్రమను దోచుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు వాసిరెడ్డి మురళి, గుత్తుల సత్యనారాయణ, డి.వీరన్న, అమర్, సురేష్, కిషోర్, మంజుల, కనకలక్ష్మీ, సలీం మీయా వెంకన్న, ఆదిలక్ష్మీ, లింగయ్యలు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం రాయితీ కల్పించాలి

**- టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో డీఈవోకు వినతి**

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూలై 6 - (ప్రభాతవార్త):*



జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న వర్కింగ్‌జర్నలిస్టుల పిల్లలకు గత ఏడాది జారీ చేసినట్లుగా ప్రైవేట్ పాఠశాలల్లో 50 శాతం రాయితీని కల్పించాలంటూ జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖరశర్మను టీజేఎఫ్ నాయకులు కోరారు. టీజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు కల్లోజి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి మెమోరాండం అందించారు. దీనికి డీఈవో స్పందిస్తూ రెండు రోజుల్లో జిల్లాలోని ప్రభుత్వ గుర్తింపు పొందిన అన్ని ప్రైవేట్ పాఠశాలలకు సర్క్యులర్ జారీ చేస్తామని హామీ ఇచ్చారు. డీఈవోను కలిసిన వారిలో షఫీ మహ్మద్, వట్టికొండ రవి, సీహెచ్‌వీ నరసింహారావు, ప్రభాకర్‌రెడ్డి, కృష్ణంరాజు, సురేష్, క్రాంతి, రాజకుమార్, అఫ్జల్ పటాన్, చిరంజీవి, రహీం తదితరులు పాల్గొన్నారు.

## బీఎంఎస్‌లో భారీగా చేరికలు

*కొత్తగూడెం, జూలై 6 - (ప్రభాతవార్త):* సింగరేణి కోలన మైన్స్ కాంట్రాక్టు మజ్దూర్ సంఘ్ (ఏబీకేఎంఎస్ – బీఎంఎస్) ఏరియాలోని బంగ్లోస్‌లో పనిచేస్తున్న 64 మంది కాంట్రాక్టు కార్మికులు బీఎంఎస్‌లో చేరారు. గత కొంత కాలంగా రాజకీయాలకు అతీతంగా నిస్వార్థంతో సేవాభావంతో కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై బీఎంఎస్ పోరాటం చేస్తూ యాజమాన్యంపై ఒత్తిడి పెంచి అనేక సమస్యలకు పరిష్కారం చేయించడం వల్ల బంగ్లోస్‌లో పనిచేస్తున్న కార్మికులు వై.రాజు, బి.కృష్ణమూర్తి, విజయ్, చుక్కయ్య, వై.వెంకటేశ్వర్లు, ఎం.కుమార్, ఆర్.రామయ్య, రాజేష్, నాగేశ్వరరావు, రాజేష్, ఆదినారాయణ, ఎల్.ఉమ, వై. ఆదిలక్ష్మి, సుజాత, నాగయ్య, మణమ్మ, హసీనా, పావని, రాజేశ్వరి, సుశీల, లలిత, మంజు, సురేష్, అమర్ సింగ్, రోజా, క్రాంతి, మంగమ్మ, బేబీ రాధాల ఆధ్వర్యంలో 64 మంది కార్మికులు ఎంతో విశ్వాసంతో బీఎంఎస్‌లో చేరారు. వారికి కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాధవ్ నాయక్, పవన్‌కుమార్, కృష్ణారెడినడ, నాగేశ్వరరావు, నిర్మల, రాకేష్, రంజిత్‌కుమార్‌లు పాల్గొన్నారు.



## జాతీయ సికిల్ సెల్ అనీమియా నిర్మూలన కార్యక్రమం

*కొత్తగూడెం మున్సిపాలిటీ, జూలై 6 - (ప్రభాతవార్త):*



మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో న్యూ గొల్లగూడెం ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు కౌన్సిలర్ రాజకుమారి అధ్యక్షతన సికిల్ సెల్ అనిమియా రాకుండా చిన్న పిల్లలందరికీ ముందుగానే, పిల్లలందరికీ టెస్టు చేయించడం జరిగింది. జన్యుపరమైన లోపం, హిమోగ్లోబిన్, ఎర్ర రకనత కణాలు తక్కువగా ఉండటం వల్ల పిల్లల్లో వంటి నొప్పులు ఊరిపితిత్తులతో ఇబ్బంది ఆయాసం ఇటువంటి లక్షణాలు ఉంటాయని అన్నారు. ఎప్పటికప్పుడు పిల్లలు నీరు బాగా తాగాలని, ఎక్కువగా రెస్టు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం అనురాధ, ఆశాలు ప్రశాంతి, లలిత, స్కూల్ ప్రిన్సిపాల్ జరీనా, పాషా పాల్గొన్నారు.

## విధులు మాని సమ్మెకు దిగిన పంచాయతీ కార్మికులు

*ములకలపల్లి, జూలై 6 (ప్రభాతవార్త) :*




ములకలపల్లి మండలంలోని 20 పంచాయతీల్లోని పారిశుద్ధ్య కార్మికులందరూ విధులు మాని గురువారం మండల కేంద్రమైన ములకలపల్లి మండల పరిషత్ వద్ద సమ్మెకు దిగారు. ఈ సమ్మెలో పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి మహ్మద్ యూసుఫ్ మాట్లాడుతూ ప్రభుత్వం పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రూ.26,500 నెలవారీ వేతనం ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానం రద్దుచేయాలని, మునిసిపాలిటీ కార్మికులకు ఇచ్చే వేతనం ఇవ్వాలని, రూ.10లక్షల బీమా కల్పించాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో జేఏసీ నాయకులు గంటా శ్రీనివాసరావు, దంతుల సత్యం, సాయిరత్నం, గద్దల మహేష్, రాంబాబు, పొట్టివరున ప్రసాద్, కొక్కెరగడ్డ సతీష్, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబుజగ్జీవన్‌రాం వర్ధంతి

*కొత్తగూడెం టౌన్, జూలై 6 - (ప్రభాతవార్త):*



భారత స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్‌రాం వర్ధంతిని బస్టాండ్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సంక్షేమ సంఘం, దళిత సంఘాల నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మద్దెల శివకుమార్, మందా హనుమంతు, ఆంతోటి పాల్, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు పూల రవీందర్, సత్యనారాయణ, దుర్గాప్రసాద్, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## జేవీఆర్‌వోసీ ఆపరేటర్ల సమస్యలపై జీఎంకు వినతి

*కొత్తగూడెం, జూలై 6 - (ప్రభాతవార్త):*



సింగరేణి కొత్తగూడెం ఏరియా జేవీఆర్‌వోసీలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు బదిలీల నిలుపుదల విషయంపై సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యను ఈ మధ్య కాలంలో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ మధ్యకాలంలో జీకేవోసీకి సంబంధించిన పర్మిషన్ జాపనయం జరగడం వల్ల కొత్తగూడెం జీకేవోసీలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను డిప్యూటేషన్‌పై సత్తుపల్లి జేవీఆర్‌వోసీకి పంపటం జరిగింది. జేవీఆర్‌వోసీలో విధులు నిర్వహిస్తున్న పర్మినెంట్ ఉద్యోగులను బదిలీ చేస్తారని ప్రచారం జరుగుతున్న విషయంపై ఆపరేటర్లు రజాక్‌ను కలిశారు. ఈ మేరకు ఏరియా జీఎం శాలెంరాజును కలిసి వినతి పత్రం అందించారు.

## పెరిగిన ధరలకు కాంగ్రెస్ మహిళా కమిటీ ఆధ్వర్యంలో నిరసన

*కొత్తగూడెం మున్సిపాలిటీ, జూలై 6 - (ప్రభాతవార్త):* మహిళా కాంగ్రెస్ నాయకురాలు సునీతారావు అధ్యక్షతన మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెరిగిన ధరలకు నిరసనగా జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు తోట దేవీ ప్రసన్న పాల్గొన్నారు. హైదరాబాద్ నాంపల్లి గాంధీభవన్ ఎదుట బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాలు పెంచిన నిత్యావసర వస్తువులు, కూరగాయల రేట్లు తగ్గించాలని నినాదాలు చేశారు. పేదల కోసం బదులు, బలహీన వర్గాల కోసం ఏర్పాటు అయ్యే ప్రభుత్వంలో ప్రతీ ఒక పేదవాడు కూడా కుటుంబంతో ఆర్థాకలితో అలమటించే బాధ పోతుందని, కడుపునిండా సంతోషంతో గడుపుతారన్నారు.






## టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఐటిడిఏ పాఠశాలల సందర్శన

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



టీఎస్‌యూటీఎఫ్ భద్రాద్రికొత్తగూడెం జిల్లా, దుమ్ముగూడెం మండల కమిటీల ఆధ్వర్యంలో మండలంలోని ఐటిడిఏ పాఠశాలలను గురువారం బృందం పరిశీలించింది. మండల పరిధిలోని మంగువాయిబాడువా, కే.రేగుబల్లి, ఆర్లగూడెం, తదితర గ్రామాలలోని ఐటిడిఏ పాఠశాలలను బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు బి.మురళీమోహన్ ఐటిడిఏ సబ్ కమిటీ కన్వీనర్ టి.బాలు మాట్లాడుతూ .. ఈ నెల 9వ తేదీన భద్రాచలంలో ట్రైబల్‌వెల్ఫేర్ టీచర్స్ సదస్సు జరుగుతుందని, ఈ సదస్సులో ఐటిడిఏ టీచర్స్ ఎదుర్కొంటున్న సమస్యలు, విద్యారంగ సమస్యలు, వాటికి పరిష్కార మార్గాలు, తదితర అంశాలను సమీక్షిస్తారని ఈ సమావేశానికి ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు చావా రవి, కే.జంగయ్యలతో పాటు భద్రాచలం ఐటిడిఏ పీవో, డీడీలు హాజరవున్నారని వారు తెలిపారు. దేశ, రాష్ట్ర విద్యారంగంలో జరుగుతున్న విద్యా వ్యతిరేక నిర్ణయాలు, సిలబస్ క్రమబద్ధీకరణ పేరుతో చేస్తున్న మార్పులు, పాఠ్యాంశాల తొలగింపు చేయవద్దని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐటిడిఏ పాఠశాలల్లో ఉన్న సమస్యలు కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలల్లో పోస్టుల సాంక్షన్ చేయాలని, వార్డెన్ పోస్టులను నూతనంగా ఏర్పాటు చేయాలని, డైట్ బిల్లులు సకాలంలో చెల్లించాలని, బదిలీలు, ప్రమోషన్‌లు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. టీటీఎస్ రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని, దేశవ్యాప్తంగా ఎస్టీ, ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రంలో టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 11,12,13వ తేదీలలో అన్ని మండల కేంద్రాలలో పాదయాత్రలు ఉంటాయని, ఈ కార్యక్రమాలకు ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.విజయ్‌కుమార్, మండల అధ్యక్షుడు రూపా, వినయ్, ప్రధాన కార్యదర్శి ఎస్.శ్రీనివాస్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోషల్ మీడియా అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

**-హాజరైన భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



భద్రాద్రికొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు, దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు కనుబుద్ది దేవా పుట్టినరోజు వేడుకలు గురువారం దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేడుకలకు భద్రాచలం శాసనసభ్యుడు పొదెం వీరయ్య, టీపీసీసీ సభ్యుడు నల్లపు దుర్గాప్రసాద్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవాకు పుట్టిన రోజు శుభాకాంక్షలను తెలిపారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లంకా శ్రీనివాసరావు, బైరెడ్డి సీతారామారావు, శిరపు అప్పలరెడ్డి, పిలకా వెంకటరమణారెడ్డి, దర్శి సాంబశివరావు, లంకా శివ, ఉబ్బా వేణు, సంపత్, చిరంజీవి, వెంకయ్యచౌదరి, గుమ్మడి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## స్థానికంగా ఉన్న సిబ్బందిని ఆయా పాఠశాలలో తీసుకోవడం జరిగింది

**-ఏపీవో, ఇంచార్జ్ ఆర్సీవో డేవిడ్‌రాజ్**

భద్రాచలం ప్రభాతవార్త:

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గిరిజన సంక్షేమ శాఖ గురుకుల కళాశాల, ఈఎంఆర్స్ పాఠశాలల్లో ఔట్సోర్సింగ్ ప్రాతిపదికన స్థానికంగా ఉన్న సిబ్బందిని ఎంపిక చేసి ఆయా పాఠశాలల్లో పని చేయడానికి తీసుకోవడం జరిగిందని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి(జనరల్) ఇన్చార్జి ఆర్‌సిఓ గురుకులం డేవిడ్‌రాజు అన్నారు. గురువారం ఐటీడీఏ సమావేశం మందిరంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ ఆదేశాల మేరకు ఔట్సోర్సింగ్ ప్రాతిపదికన సిబ్బంది నియామకం టెండర్ ప్రక్రియ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారిని విజేతతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన



మాట్లాడుతూ.. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ గురుకుల కళాశాలలు, పాఠశాలలు, ఈఎంఆర్ఎస్ పాఠశాలల్లో పనిచేయడానికి నిర్వహించిన టెండర్ ప్రక్రియలలో ఐదు ఏజెన్సీల నుండి టెండర్ దాఖలు చేశారని, తక్కువగా కోట్ చేసిన వారికి ఈ యొక్క బాధ్యతను అప్పగించడం జరుగుతుందని, మొత్తం 172 సిబ్బందిని అవుట్సోర్సింగ్ పద్ధతిలో ఎంపిక చేయడం జరిగిందని, బాలికల పాఠశాలల్లో మహిళా సిబ్బందిని, బాలుర పాఠశాల, కళాశాలలో పురుషులను తీసుకోవడం జరిగిందని, ముఖ్యంగా కళాశాలలో, పాఠశాలలు ఏఏ గ్రామంలో ఉన్నాయో స్థానికంగా ఉన్నవారికి ప్రాధాన్యత ఇచ్చి వారిని తీసుకోవడం జరిగిందని అన్నారు. ఈ ఎంపిక ప్రక్రియ కమిటీ సభ్యుల సమక్షంలో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా తీసుకోవడం జరిగిందని అన్నారు. ఏజెన్సీల ద్వారా ఎంపిక చేయబడిన సిబ్బంది వివిధ కళాశాలలో, పాఠశాలల్లో పనిచేస్తారని, వారి యొక్క జీతభత్యాలు ప్రభుత్వం సూచించిన నియమ నిబంధనలు ప్రకారము ఏజెన్సీల నుండే వారికి ప్రతినెలా చెల్లిస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గురుకులం కళాశాల కృష్ణ సాగర్ ప్రిన్సిపాల్ హరిసింగ్, భద్రాచలం ప్రిన్సిపాల్ దేవదాస్, జిసిసి తరపున వీరభద్ర స్వామి, ఏవో నరేందర్, పర్యవేక్షకుడు కృష్ణార్జున రావ్, సిబ్బంది చంటి, అఖిల్, లిఖిత్, సంబంధిత ఏజెన్సీల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# ముంపు ముప్పుపై సీపీఐ(ఐ)ఎం పోరు

**-ముంపు ప్రాంతాల్లో 8,9 తేదీల్లో పర్యటన**

**-ఈ నెల 11న ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా**

**-సీపీయం భద్రాచలం నియోజకవర్గ కన్వీనర్ మచ్చా వెంకటేశ్వర్లు**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త ::

భద్రాచలం ప్రాంతంలో గత ఏడాది వచ్చిన వరదలు అపార నష్టం, స్థానికుల్లో ఆందోళన కలగచేసినప్పటికి ఇప్పటి వరకు ప్రభుత్వాలు ఎటువంటి రక్షణ చర్యలు చేపట్టలేదని, భద్రాచలం పుణ్యక్షేత్ర పరిరక్షణ కోసం సీపీ(ఐ)ఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జూలై 8వ తేదీ నుండి భద్రాచలం పట్టణ ముంపు ప్రాంతాల్లో పాదయాత్ర నిర్వహిస్తున్న సీపీ(ఐ)ఎం భద్రాచలం నియోజకవర్గ కన్వీనర్, రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. స్థానిక సీపీ(ఐ)ఎం పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో ఆయన పలు విషయాలు వెల్లడించారు. ఈ నెల 8వ తేదీన భద్రాచలం పట్టణంలో ఏఎంసీ కాలనీలో ఈ




పాదయాత్ర ప్రారంభమవుతుందని తెలిపారు. 8,9వ తేదీల్లో రెండు రోజుల పాటు పట్టణంలోని 12వ కాలనీలో పాదయాత్ర ద్వారా ముంపు ప్రజలను కలవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ నెల 11వ తేదీన ఆర్డీవో కార్యాలయం ఎదుట ముంపు ప్రజల సమక్షంతో ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. పట్టణ ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. గత ఏడాది వరద భీభత్సంతో స్థానికులు అపార నష్టానికి లోనయ్యారని గుర్తుచేశారు. ఆనాడు ప్రజలకు అంతంత మాత్రంగానే ప్రభుత్వ సహాయం అందిందని, 2007లోనే పోలవరం ఎఫెక్ట్‌ను ముందే ఊహించి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఆనాడు పాలకులు ఏ మాత్రం పట్టించుకోలేదని, పోలవరం బ్యాక్ వాటర్‌తో భద్రాచలం ప్రాంతం ముంపుకు గురవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల మంత్రి పువ్వాడ కూడా పోలవరం బ్యాక్ వాటర్ వల్ల భద్రాచలం ప్రమాదం భారిన పడిందని వ్యాఖ్యానించారని గుర్తుచేశారు. ఈ విషయాన్ని ఏనాడో సీపీ(ఐ)ఎం పేర్కొందని తెలిపారు.

**-డివిజన్‌లో ముంపు ముప్పు ఉంది -కారం పుల్లయ్య**

భద్రాచలం పట్టణంతో పాటు, దుమ్ముగూడెం, చర్ల, వెంకటాపురం, వాజేడు మండలాల్లో కూడా ముంపు ఉందని, సీపీ(ఐ)ఎం డివిజన్ కో.కన్వీనర్ కారం పుల్లయ్య ఆరోపించారు. గత ఏడాది ఎంతోమంది ఏజెన్సీ వాసులు వరదల వల్ల నిరాశ్రయులుగా మారినప్పటికి నష్టపరిహారం ఇప్పటికి అందకపోవడం శోచనీయమన్నారు. రైతులు కూడా పెద్ద ఎత్తున నష్టాన్ని చవి చూశారని తెలిపారు. గత ఏడాది వరదల సందర్భంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన 1000 కోట్లు, అంతకు ముందు పుణ్యక్షేత్ర ప్రగతికి ప్రకటించిన 100 కోట్లు ఎందుకు ఇవ్వలేదో సీఎం కేసీఆర్ తెలపాలని ఆయన ప్రశ్నించారు. భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. సిపి(ఐ)ఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, సిపి(ఐ)ఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు ఎం.రేణుక, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బి.వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్‌లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:

గ్రామపంచాయతీ కార్మికుల రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా భద్రాచలం గ్రామపంచాయతీ కార్మికులు గ్రామపంచాయతీ ఆఫీస్ ముందు ఏర్పాటు చేసిన సమ్మె శిబిరాన్ని సిఐటియు, ఏఐటియూసీ, జేఏసీగా నిర్వహిస్తున్న శిబిరానికి సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబీ నర్సారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో గ్రామపంచాయతీ జిల్లా జేఏసీ కన్వీనర్ ఏజే రమేష్ ప్రారంభించి, మాట్లాడుతూ.. గత అనేక సంవత్సరాలుగా గ్రామపంచాయతీ కార్మికులు తమ ఉద్యోగాలని పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, భద్రాచలం, సారపాక పంచాయతీలను ప్రపోజల్ మున్సిపాలిటీ గతంలో గుర్తించి, మున్సిపల్ వేతనాన్ని ఇస్తానని ప్రకటించి. జీఓ నెంబర్ 60 ప్రకారం రూ.15,600 రావాల్సి ఉన్న దానిని



అమలు చేయకపోవటాన్ని, ఎవరైనా కార్మికుడు పని ప్రాంతంలో చనిపోతే ఆ కుటుంబానికి నష్టపరిహారంగా రూ.1లక్ష ఇవ్వాలని, కుటుంబంలో ఒక్కరికి ఉద్యోగం ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కారోబార్లుగా పనిచేస్తున్న వారిని అసిస్టెంట్ సెక్రటరీగా గుర్తించాలని, అందరికీ ఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం, 10లక్షలు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, వారికి రావలసినటువంటి బట్టలు, బూట్లు వస్తువులన్నిటిని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. పారిశుద్ధ్య లోపంతో ప్రజలను ఇబ్బందులు పాలు చేయకుండా వెంటనే సమ్మె డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమ్మె శిబిరాన్ని ఉద్దేశించి జిల్లా ఏఐటియూసీ జిల్లా నాయకులు ఆకోజు సునీల్‌కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, ఏఐటియూసీ, జిల్లా పట్టణ నాయకులు ఎంబి నర్సారెడ్డి, మర్లపాటి రేణుక, ఎన్.నాగరాజు, జి.లక్ష్మణ్, అప్పారి రాము, మారెడ్డి శివాజీ, జక్కం గోపి, ఏడుకొండలు, ఖాదర్, యూనియన్ నాయకులు కాపుల రవి, చెన్న కేశవులు, రాయల రాములు, శ్రీను, జక్కుల కృష్ణ, కాపుల ప్రేమ్, రాయల సాయి, వరరాజు, విజయ, అనసూయ, భాను తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్‌కి ఘన నివాళులు అర్పించిన మంత్రి పువ్వాడ



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
స్వతంత్ర్య సమరయోధుడిగా, సంఘ సంస్కర్తగా, సమతావాదిగా, తన పాలనా దక్షతతో దేశానికి విశేష సేవలందించిన భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఘన నివాళులు అర్పించారు. గురువారం ఖమ్మం నగరం తెలంగాణ తల్లి సర్కిల్ నందు గల జగ్జీవన్ రామ్ విగ్రహానికి మంత్రి పువ్వాడ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, పగడాల నాగరాజు, కొల్లు పద్మ, కంచర్ల దయాకర్, అరెంపుల వీరభద్రం, భాస్కర్, ఏడెల్లి బిక్షం, షకీన, నారమళ్ల వెంకన్న, షంషుద్దీన్, తన్నీరు శోభారాణి, యేచ్చు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆస్పత్రిలో జర్నలిస్టులకు రాయితీ సౌకర్యం కల్పించండి

**-ఐఎంఏకి**

**టియుడబ్ల్యూజె(ఐజేయు) విజ్ఞప్తి**



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
ఖమ్మం నగరంలో పనిచేసే ప్రింటు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల కుటుంబ సభ్యులకు ఖమ్మం నగరంలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రులలో ఫీజు రాయితీ సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) అధ్యక్షులు డాక్టర్ భాగం కిషన్‌రావుకి టియుడబ్ల్యూజే(ఐజేయు) ఖమ్మం జిల్లా కమిటీ గురువారం వినతిపత్రం సమర్పించింది. సమాజ హితం కోసం పత్రిక రంగాన్ని ఎంచుకొని గత కొన్ని సంవత్సరాలుగా సేవలందిస్తున్న జర్నలిస్టులు అరకొర వేతానలతో ఇబ్బందులకు గురవుతున్నారని, మరి కొంతమంది వేతనాలు లేకుండానే సమాజ సేవకు అంకితభావంతో కృషి చేస్తున్నారని, ఇలాంటి వారికి అనుకొని పరిస్థితులలో జర్నలిస్టు గాని అతని కుటుంబ సభ్యులు గానీ అనారోగ్యానికి గురైన సమయంలో వేలాది, లక్షలాది రూపాయలు వెచ్చించడం తలకు మించిన భారం అవుతుందని, ఈ నేపథ్యంలో ఖమ్మం నగరంలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రిలలో జర్నలిస్టు గాని అతని కుటుంబ సభ్యులు గానీ అనారోగ్య కారణాలతో హాజరైనప్పుడు ఆయా ఆసుపత్రుల్లో లభించే రకాల వైద్య సేవల్లో 50 శాతం రాయితీ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన ఖమ్మం ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ బాగం కిషన్‌రావు మాట్లాడుతూ.. ఈ అంశాన్ని ఐఎంఏ జనరల్ బాడీ సమావేశంలో ఎజెండాగా చేర్చి జర్నలిస్టులకు సహకరించే విదంగా సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి యోగినాటి మాధవరావు, నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాసరావు, ప్రెస్ క్లబ్ కోశాధికారి నామ పురుషోత్తం, నగర నాయకులు కళ్యాణ్, మేడి రమేష్, ఫోటో జర్నలిస్ట్ అశోక్ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల ఖాళీల ప్రాతిపదికన సిఆర్‌టిలను తీసుకోవడం జరిగింది

**-ఏపీవో, ఇంచార్జ్ డీడీ ట్రైబల్**

**వెల్ఫేర్ డేవిడ్‌రాజ్**



**భద్రాచలం ప్రభాతవార్త:**
గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఆశ్రమ పాఠశాల, వసతి గృహాలలో చదువుతున్న గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు ఉపాధ్యాయుల ఖాళీల ప్రాతిపదికన సిఆర్‌టిలను తీసుకోవడం జరిగిందని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి(జనరల్), ఇన్చారి, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డేవిడ్ రాజ్ అన్నారు. గురువారం పిఎంఆర్సి భవనంలోని సమావేశం మందిరంలో 2023-24 విద్యాసంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు, ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ ప్రత్యేక అనుమతితో గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి తప్పనిసరిగా టీచర్లను ఖాళీలు ఉన్న చోట సర్దుబాటు చేయడం కొరకు సిఆర్‌టి యూనియన్ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభించామని, సబ్జెక్టుల వారిగా సీనియార్టిని పరిగణలోకి తీసుకొని ఎవరికి అన్యాయం జరగకుండా 100 శాతం సిఆర్‌టిలను కౌన్సిలింగ్ ద్వారా ఎంపిక చేసి ఉపాధ్యాయులు తక్కువగా ఉన్న పాఠశాలల్లో నియమించడం జరిగిందని, బాలికల పాఠశాలకు మహిళా సిఆర్‌టిలను, బాలుర పాఠశాలకు పురుషులను తీసుకోవడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా గణితం, సామాన్య శాస్త్రం, ఇంగ్లీష్ సబ్జెక్టులపై అధిక ప్రాధాన్యత ఇస్తూ, అనుభవజ్ఞులైన సిఆర్టిలను తీసుకోవడం జరిగిందని, వారు ఈ విద్యాసంవత్సరం మొత్తం ఆయా పాఠశాలల్లో విధులు నిర్వహిస్తారని, రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా వీరికి కూడా ఆయా పాఠశాలల్లో అన్ని సౌకర్యాలను కల్పిస్తామని ఆయన అన్నారు. కౌన్సిలింగ్ ద్వారా ఎంపిక చేయబడిన సిఆర్‌టిలు తమ విధులను బాధ్యతగా చేయాలని, గిరిజన విద్యార్థుల సంక్షేమం కొరకు మనం పని చేస్తున్నామని ఆయన అన్నారు. ఏసీ ఎంఓ రమణయ్య, భద్రాచలం, ఇల్లందు, దమ్మపేట, ఏటిడిఓలు నరసింహారావు, రూపాదేవి, చంద్రమోహన్, జిసిడిఓ అలివేలు మంగతాయారు, డిడి ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయం సిబ్బంది రంగయ్య, నారాయణ, మబ్బు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కోట దేవదానంను సత్కరించిన తెలంగాణ హైకోర్టు బార్ అసోసియేషన్



**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర హైకోర్ట్ బార్ అసోసియేషన్ బుధవారం భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోట దేవదానంను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు పల్లె నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఏజెన్సీలో సత్వర విచారణ, న్యాయం అందించడంలో, ఏజెన్సీ న్యాయవాదుల సంక్షేమానికి తమ వంతు సహాయసహకారాలు భద్రాచలం బార్ అసోసియేషన్‌కు తాము అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చెంగల్వ కళ్యాణరావు, ప్రధాన కార్యదర్శి కే.ప్రదీప్‌రెడ్డి, తదితర న్యాయవాదులు హాజరయ్యారు.




## మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న హింసలు, మరణకాండలు ఆపాలి

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**




మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవులపై జరుగుతున్న దాడులను నిరసిస్తు ఖమ్మం పట్టణ పాస్టర్స్ ఫెలోషిప్ వారి ఆధ్వర్యంలో, వ్యవస్థాపకులు వేముల సత్యం అధ్యక్షతన స్త్రీల విఘ్నపన ప్రార్థన దూపం అల్లిపురంలోని దైవ కృపా ప్రార్థన మందిరంలో జరిగింది. రాష్ట్రపతి, ప్రధానమంత్రి, అక్కడి ప్రజాప్రతినిధులు మనసును కరిగించి క్రైస్తవుల పట్ల జరిగే దాడులు, హింసలు, మారనకాండలు ఆపాలని క్రైస్తవుల తరపున ప్రత్యేక ప్రార్థన చేశారు. అనేకమంది గర్భిణీ స్త్రీలు, పిల్లలు, వృద్ధులు వేదనతో బాధపడుతున్నారని, వారిని వెంటనే విడిపించాలని కోరారు. ఆ ప్రాంతం అంతా శాంతియుతంగా, ప్రేమానురాగాలతో, కలివిడిగా ఉండాలని క్రైస్తవ స్త్రీలు తరపున ప్రభువును వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్.దేవమణి, వై.రూతు, ప్రిస్కిల్లా, కె.రూతు, తిమోతీ రామారావు, ప్రసాద్, సిహెచ్.డేనియల్, అక్కుల, ఎన్.శాంతి, పాస్టర్ మధు తదితరులు పాల్గొన్నారు.

## పొదెంను కలిసిన తెల్లం, పాయం

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:**



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, భద్రాచల శాసనసభ్యులు పొదెం వీరయ్యని భద్రాచలం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పాయం వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో దుర్మార్గపు బిఆర్‌ఎస్ పాలనను అంతం చేసేందుకు, భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి జిల్లాలోని ఐదుకు ఐదు స్థానాలు గెలిచేందుకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య నాయకత్వంలో మేము కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరేళ్ళ నరేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాస్‌రెడ్డి, బలుసు నాగ సతీష్, బంధం శ్రీనివాస్ గౌడ్, సరేళ్ళ వెంకటేష్, చెంచు సుబ్బారావు, తరుణ్ మిత్ర, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ కెమ్రిస్ అండ్ డ్రగిస్ట్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:**
గురువారం భద్రాచలం పట్టణ కెమిస్ట్ర అండ్ డ్రగిస్ట్స్ అసోసియేషన్‌కు నూతన అధ్యక్షులుగా ఆర్.కేశవ్‌రావు, కార్యదర్శిగా జే.ప్రసాద్, కోశాధికారిగా కె.మురళీకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ జోగారావు, జాయింట్ సెక్రటరీ గొండేల మురళి, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగేందర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ సభ్యులు జక్కిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మారం శ్రీనివాస్ రెడ్డి, వేణు, గౌరవ సలహాదారుడు చల్లగుల్ల నాగేశ్వరరావులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## పోడు పట్టాలను సద్వినియోగం చేసుకొండి

**-దుమ్ముగూడెం మండలంలో పోడుపట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వీరయ్య**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



రాష్ట్ర ప్రభుత్వం పోడు రైతులకు అందిస్తున్న పోడు పట్టాలను రైతాంగం సద్వినియోగం చేసుకోవాలని భద్రాచలం శాసనభ్యుడు పొదెం వీరయ్య రైతులకు విజ్ఞప్తి చేశాడు. దుమ్ముగూడెం మండల పరిధిలోని 9 గ్రామపంచాయతీలలో పోడు భూముల పట్టాలను ఎమ్మెల్యే చేతులమీదుగా గురువారం పంపిణీ చేశారు. 9 గ్రామపంచాయతీల్లో సుమారు 800ల పోడు పట్టాలను ఎమ్మెల్యే చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేసులక్ష్మీ, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఎంపీడీవో జీ.ముత్యాలరావు, పలువురు ఎంపీటీసీలు, పలువురు సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజలు,వివిధ రాజకీయ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్‌డీ పొందిన ఉపాధ్యాయుడికి ఘనంగా సన్మానం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండల పరిధిలోని నర్సాపురం జిల్లా పరిషత్ పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న నాంపల్లి మధుసూదన్‌రావుకు ఇటీవల ఉస్మానియా యూనివర్సిటీ నుండి హిందీ విభాగంలో పీహెచ్‌డీ (డాక్టరేట్) పొందిన సందర్భంగా పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో గురువారం ఉపాధ్యాయుడిని ఘనంగా సన్మానించారు. నర్సాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన సన్మాన కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే.దశంబాబు ఆధ్వర్యంలో నాంపల్లి మధుసూదన్‌రావును శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు కే.వరప్రసాద్, పీ.హెప్టింగ్ ఉపాధ్యాయులు రాజు, ఏ.జే.ప్రభాకర్, శ్రీనివాసరావు, శ్రీధర్, కే.మూర్తి, శివ, వీరప్రసాద్, ఎస్కే జాని, లక్ష్మణ్, వెంకటరాములు, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులనందరిని పర్మినెంట్ చేసి, వేతనాలు పెంచాలి

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

తమ దీర్ఘకాల సమస్యల పరిష్కారానికి తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల ఐక్యవేదిక(జేఏసీ) ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా మండల పంచాయతీల వర్కర్లు మండల కేంద్రంలో మొదటిరోజు నిరవధిక సమ్మె శిబిరాన్ని ఏర్పాటు చేశారు. దీక్షార్థులకు పూలదండలు వేసి సిఐటియు కన్వీనర్ తిరుపతయ్య సమ్మె శిబిరాన్ని ప్రారంభించారు. టిజికెబియు జిల్లా ఉపాధ్యక్షులు మేకల వెంకటనర్సయ్య, సిఐటియు జిల్లా నాయకులు అజయ్‌కుమార్, ఐఎఫ్‌టియు నాయకులు నాగేశ్వరరావు, మల్సూర్, మరల వెంకన్న సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కార్మికుల సమస్యల గురించి వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు, తిరుపతయ్య మాట్లాడుతూ.. అదానీ, అంబానీలకు కోట్ల సంపదను కట్టబెడుతున్న కనీస వేతనం ఇవ్వడానికి చేతులు రావడం లేదని, పోరాడి కొట్లాడితేనే మన జీతాలు పెరుగుతాయని ఐక్య ఉద్యమాలే మార్గమని అనారు. ఇకనైన ప్రభుత్వం కళ్లతెరిచి గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంటు చేయాలని, వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. పినపాక, సోంపల్లి, తల్లగొమ్మూరు, ఇరవెండి, బూర్గంపహాడ్, బంజర, లక్ష్మీపురం, టేకులచెరువు, నకిరిపేట, ఉప్పుసాక పంచాయతీల వర్కర్లు 80 మంది పాల్గొన్నారు.

## పీఓడబ్ల్యూ జాతీయ కన్వీనర్ వీ.సంధ్యపై పెట్టిన ఉపా కేసును వెంటనే ఎత్తివేయాలి

**-పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి పేదగోని ఆదిలక్ష్మి**

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*



ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ కన్వీనర్ వీ.సంధ్యపై ఆగస్టు 19, 2022న తాడ్వాయి పోలీసులు అక్రమంగా పెట్టిన ఉపా కేసును ఎత్తివేయాలని ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో బూర్గంపహాడ్ పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం స్థానిక మండల కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ జీ.శివకుమార్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బానోతు హుక్యా, మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెదగొని ఆదిలక్ష్మిలు మాట్లాడుతూ.. నిత్యం ప్రజలతో మమేకమై ఉన్న సంధ్యపై అక్రమకేసులు పెట్టడం దారుణం అన్నారు. ఇకనైనా మేధావులు, ప్రజాసంఘాలపై పెట్టిన తప్పుడు కేసులను విరమించుకోకపోతే భవిష్యత్తులో సిపిఐ(ఎంఎల్), అనుబంధ ప్రజాసంఘాలు చేయబోయే ఆందోళన కార్యక్రమాలకు ప్రభుత్వాలే బాధ్యత వహించాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పట్టణ కార్యదర్శి సున్నం భూలక్ష్మి, పేదల ఇండ్ల పోరాటానికి నాయకత్వం వహిస్తున్న కురసం సుజాత, బండ్ల కమలమ్మ, సిపిఐ(ఎంఎల్) బూర్గంపహాడ్ మండల కార్యదర్శి డి.పున్నమి చందు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి దేవస్థానం ఆధ్వర్యంలో జరుగు నిత్యాన్నదానానికి భారీ విరాళం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో జరిగే నిత్యాన్నదానపథకానికి అమెరికా దేశానికి చెందిన యుగంధర్ ముప్పాళ్ళ రూ.5లక్షలను విరాళంగా అందజేశారు. గురువారం శ్రీస్వామి వారి దర్శనానికి విచ్చేయగా దర్శనానంతరం ఈ విరాళాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా దేవస్థాన ప్రాంగణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. ఆలయ అధికారులు శ్రీస్వామి వారి ప్రసాదం, అక్షతలను అందజేశారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**బహిరంగ సభను విజయవంతం చేయాలి**

*భూపాలపల్లిరూరల్, జూలై06, ప్రభాతవార్త*

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ఈనెల 8న ఉమ్మడి వరంగల్ జిల్లాలో నిర్వహించే ప్రధానమంత్రి మోడి హాజరు అవుతున్నందున విజయవంతం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దొంగల రాజేందర్ అన్నారు. ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా విజయవంతం చేయటం కోసం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడి ప్రభుత్వం అనేక సబ్సిడి పథకాలను అమలు చేస్తుండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం తాము అమలు చేస్తున్నట్లు ప్రచారం చేస్తుందని, నిధులు విడుదల చేసేదే కేంద్ర ప్రభుత్వం కాగా పథకాలను అమలు చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం చేసుకుంటుందని అన్నారు. కేంద్రం విడుదల చేస్తున్న నిధులతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తమ పథకాలుగా ప్రచారం చేస్తుందని, ఈ విషయంను తెలంగాణ రాష్ట్ర ప్రజలకు వివరించాలని కోరారు. 9 కాలంలో కేంద్రంలో బీజేపి ప్రభుత్వం అన్ని వర్గాలకు చెందిన వారికి సంక్షేమ పథకాలను అమలు చేస్తుండగా బిఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం కేంద్రం విడుదల చేస్తున్న నిధులతో తాము అమలు చేస్తున్నట్లు ప్రచారం చేస్తుందన్నారు. ఈ నెల 8న దేశ ప్రధాని నరేంద్ర మోది ఉమ్మడి వరంగల్ పర్యటనకు వస్తున్న క్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బట్టు రవి, కంబాల రాజయ్య, మందల రఘునాథరెడ్డి, సూర మహిపాల్, నాంపల్లి కుమార్, గంగాధర సమ్మయ్య, తాండ్ర హరీష్, శివరాత్రి వేణు, నీలాల నరసయ్య, గాదం దేవేందర్, బెల్లంకొండ గోపి, అప్పల వీరయ్య, లకావత్ రఘురాం తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి అద్దె వాహనాల సమ్మె మొదటి రోజు విజయవంతం

*భూపాలపల్లిరూరల్, జూలై06, ప్రభాతవార్త*

భూపాలపల్లి సింగరేణి ఏరియా జీఎం కార్యాలయంలో గురువారం సింగరేణి భూనిర్వాసితుల వెహికిల్స్ ఓనర్స్ అసోసియేషన్ తమ డిమాండ్లను పరిష్కరించాలని చేపట్టిన సమ్మె మొదటి రోజు విజయవంతంగా ముగిసింది. సమ్మెతో సింగరేణి సెక్యూరిటీ విభాగం, ఓపెన్‌కాస్టులలో సింగరేణి గనులకు సంబందించిన ట్రాన్స్‌ఫోర్ట్ పూర్తిగా నిలిచిపోయింది. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు జాడి అశోక్ మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరటం జరిగిందని, ఇందుకు సానుకూలంగా సింగరేణి యాజమాన్యం స్పందించని పక్షంలో సమ్మె చేయటం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జూపతి నరేష్, నూనే సంజీవ్, బుర్ర రాజయ్యగౌడ్, జాడి తిరుపతి సుమారు 60 మంది ఓనర్లు, డ్రైవర్లు పాల్గొన్నారు.

## పార్లమెంట్‌లో ఎస్సీల వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలి

**-ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ విజయ్ కుమార్**

*చిట్యాల, జూలై 6, ప్రభాతవార్త*



ఎస్సీల వర్గీకరణ బిల్లును వర్షాకాలం పార్లమెంటు సమావేశాల్లో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ బట్టు విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఎమ్మార్పిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఉమ్మడి వరంగల్ జిల్లాలో తలపెట్టనున్న ఛలో వరంగల్ మహాసభ వాల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం మండల కన్వీనర్ నేరేళ్ల ఓదేలు ఆమదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో విజయ్ కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ నాయకులు పర్లపల్లి భద్రయ్య, రవి, బొగ్గు ప్రభాకర్, జాలిగపు సారయ్య, నేరేళ్ల పోచయ్య, పర్లపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

*భూపాలపల్లి, జూలై06, ప్రభాతవార్త*

ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కట్ట రాంచంద్రమూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల అయిలయ్య డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో గురువారం వారు మాట్లాడుతూ నగదు రహిత వైద్యం అన్ని వైద్యశాలల్లో పనిచేయాలని, కరువు భత్యం బకాయిలను వెంటనే చెల్లించాలని, 65 సంవత్సరాల నుండి అడిషినల్ క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ చెల్లించాలని, ఆదాయం పన్ను నుండి మినహాయించాలని, ప్రతి నెల 1న పెన్షన్ చెల్లించాలని, 398 వేతనంతో పనిచేసిన ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్‌లు ఇచ్చి పెన్షన్ బెనిఫిట్ కల్పించాలని, న్యూ పిఆర్‌సి 2023లో వెంటనే అమలు చేయాలని కోరారు. నాయకులు గాదె పోచయ్య, మండల చంద్రారెడ్డి పలువురు నాయకులు పాల్గొన్నారు.

# నెరవేరిన గిరిజనుల దశాబ్దాల కల: ఎమ్మెల్యే హరిప్రియ

## కేసీఆర్ పాలనలోనే గిరిజనులకు న్యాయం

ఇల్లెందు, ప్రభాతవార్త : గిరిజనుల అభ్యున్నతికి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అహర్నిశలు కృషి చేస్తున్నారని, దానికి నిదర్శనం పోడు పట్టాల పంపిణీలో తెలంగాణ రోల్ మోడల్‌గా నిలవడమని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. గురువారం ఇల్లెందు మండలంలోని 8 గ్రామ పంచాయతీల్లో లబ్ధిదారులకు పోడు పట్టాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజనుల దశాబ్దాల నుంచి ఎదురు చూస్తున్న పోడు భూములకు పట్టాల పంపిణీ ఇప్పుడు నెరవేరిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందించిన పట్టాలతో పోడు భూములను దర్జాగా సాగు చేసుకోవచ్చని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా గిరిజనులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దూరం చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి వారికి హక్కులు కల్పించారని కొనియాడారు. లబ్ధిదారులు





రైతుబంధు, రైతుబీమా వర్తింప చేస్తుందని కూడా వివరించారు. తరతరాలకు జీవనోపాధిని అందించే భూములను అమ్ముకోవద్దని హితవు పలికారు. ఇకపై అడవుల జోలికి వెళ్లొద్దని ఎమ్మెల్యే సూచించారు. గిరిజనుల 60 ఏళ్ల కలను సీఎం కేసీఆర్ సహకారం చేశారని, గిరిజనులకు రిజర్వేషన్లు పెంపు వంటివి కూడా కేసీఆర్ వల్లే సాధ్యమయ్యాయని గుర్తు చేశారు. దేశంలోనే ఎక్కడ లేని విధంగా కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్, రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత విద్యుత్తు వంటి పథకాలతో అన్ని వర్గాల ప్రజలు పొందుతున్నారని గుర్తు చేశారు. 8 పంచాయతీల్లోని 5012 మంది రైతులకు గాను 15,118 ఎకరాలకు సంబంధించిన పోడు భూములకు పట్టాలను ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, రైతుసమన్వయ సమితి సలహాదారు పులిగండ్ల మాధవరావు, ఎంపీపీ చీమల నాగరత్నమ్మ, వైస్ ఎంపీపీ ప్రమోద్, సుభాష్‌నగర్ సర్పంచి వల్లాల మంగమ్మ, పూబెల్లి సర్పంచి ముక్తి వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ చైర్మన్ మెట్ల కృష్ణ, వైస్ చైర్మన్ బండారి శ్రీను, ఎంపీటీసీ పూనెం లింగమ్మ, సుదిమళ్ల సర్పంచి కల్తి పద్మ, ఉప సర్పంచి తాండ్ర నాగరాజు, ఎంపీడీవో బాలరాజు, ఎంపీవో చిరంజీవి, ఇతర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షునిగా సాగర్, ప్రధాన కార్యదర్శిగా కోలా

ఇల్లెందు, ప్రభాతవార్త : ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) రాష్ట్ర 8వ మహాసభల అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ మహాసభలో అధ్యక్షునిగా ఇందూరి సాగర్ (నల్గొండ), ప్రధాన కార్యదర్శిగా కోలా లక్ష్మినారాయణ (ఖమ్మం), సహాయ కార్యదర్శిగా పర్శిక రవి (భద్రాద్రి కొత్తగూడెం), బేజాడి కుమార్, ఉపాధ్యక్షులుగా గొర్రెపాటి రమేష్ (ఖమ్మం), వనమాల సత్యం (నిజామాబాద్), కోశాధికారిగా ధారావత్ రవి (ఉమ్మడి నల్గొండ)లతో పాటు 14 మంది సభ్యులతో మొత్తం 21 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని మాజీ రాష్ట్ర అధ్యక్షులు సాయిరెడ్డి ప్రమాణస్వీకారం చేయించగా, ఈ మహాసభలో భవిష్యత్తు కార్యక్రమాలను చర్చించి కొన్ని తీర్మానాలు, భవిష్యత్తు కార్యక్రమాలు తీసుకున్నట్లు వెల్లడించారు. చేసిన తీర్మానాలివే.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న అన్ని రకాల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి, బయ్యారంలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలి, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మద్యం బెల్ట్ దుకాణాలు ఎత్తివేయాలి, 147 మంది ప్రజా ఉద్యమకారులపై పెట్టిన తాడ్వాయి కేసులను ఎత్తివేయాలి, పోడుభూమి సాగుదారులందరికీ పట్టాలివ్వాలి, సింగరేణి ప్రవేటీకరించే ఆలోచనను విరమించుకోవాలి, హరితహారం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అడవుల విధ్వంసాన్ని ఆపాలి, కులోన్మాదం, మతోన్మాదం, పాసిజంకు వ్యతిరేకంగా పోరాడాలి, ఉద్యోగ క్యాలెండర్‌ని విడుదల చేయాలి, ఏజెన్సీలో ప్రతి గ్రామపంచాయతీకి వైద్య సౌకర్యం కల్పించాలి అని తీర్మానం చేశారు. ఈ సందర్భంగా



చేపట్టబోయే కార్యచరణ కూడా ప్రకటించారు. సీజనల్ వ్యాధులు, ప్రవేటు వైద్యంపై దశలవారీ కార్యక్రమాలు కొనసాగించాలని, జూలై 6 నుంచి 20 వరకు పీహెచ్‌సీ, సబ్ సెంటర్లు, ప్రభుత్వ ఆస్పత్రులలో సర్వేలు నిర్వహించి ఆందోళన కార్యక్రమాలు కొనసాగించడం, 20 నుంచి 30 వరకు జిల్లా కేంద్రాలలో వినతి పత్రాలు ధర్నా కార్యక్రమాలు చేపట్టడం, ఉపా చట్టాని రద్దు చేయాలని జూలై 11న కలెక్టర్లకు వినతి పత్రాలు అందజేయాలని సమావేశంలో నూతన కార్యవర్గం నిర్ణయించింది.

## పంచాయతీ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలి

ఇల్లెందు, ప్రభాతవార్త : గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మికుల వేతనాలు పెంచాలని, పర్మినెంట్ చేయాలని, కారోబార్ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, తదితర డిమాండ్ల పరిష్కారానికై గురువారం నుంచి నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె ఇల్లెందులో ప్రారంభమైంది. ఇందులో భాగంగా ఇల్లెందు ఎంపీవో కార్యాలయం ముందు మండల జేఏసీ కన్వీనర్ తొగర సామేల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా జేఏసీ కో కన్వీనర్ జటంగి వెంకన్న, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు తోడేటి నాగేశ్వరరావు, డి.ప్రసాద్, ఎస్‌కె యాకూబ్ షావలి, రాసుద్దీన్, రామ్‌సింగ్‌లు మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 12,769 పంచాయతీలలో 50 వేల మందికి పైగా పంచాయతీ సిబ్బంది పనిచేస్తున్నారని, వీరిలో పారిశుద్ధ్య కార్మికులు, స్వీపర్లు, పంపు ఆపరేటర్లు, ఎలక్ట్రీషన్లు, డ్రైవర్లు, కారోబార్లు, బిల్ కలెక్టర్లు వివిధ కేటగిరీలలో విధులు నిర్వహిస్తున్నారని వీరందరూ పేద బలహీన వర్గాలకు చెందిన వారేనని అన్నారు. అటువంటి కార్మికులతో ప్రభుత్వాలు వెట్టిచాకిరి చేయిస్తూ కనీస వేతన చట్టం అమలు చేయడం లేదని తెలిపారు. గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, కనీస వేతన చట్టం అమలు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, ప్రమాదవశాత్తు మరణిస్తే కుటుంబాలకు రూ.10



లక్షలు ప్రమాద బీమా పోస్ట్ ఆఫీస్ ద్వారా చెల్లించాలని, ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్లు సాధించే వరకు కార్మికులందరూ ఐక్యంగా నిరవధిక సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రామిశెట్టి నరసింహారావు, ఆర్.మోహన్‌రావు, లక్ష్మణ్, కిశోర్, కె.కిరణ్, తిరుపతి, గోపి, తాండ్ర కిరణ్, రాధాకృష్ణ, రామకృష్ణ, శ్రీను, అరుణ, వంశీ వివిధ గ్రామ పంచాయతీల కార్మికులు పాల్గొన్నారు.

## బీసీహాస్టల్‌లో వైద్య పరీక్షలు

టేకులపల్లి,(ప్రభాతవార్త): మండల కేంద్రంలోని మహాత్మాగాంధీ జ్యోతిబాపూలే బాలుర బీసీ హాస్టల్‌లో మండల వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ విద్యార్థులకు నిర్వహించినట్లు గురువారం తెలిపారు. 96మంది పిల్లలకు స్క్రీనింగ్ చేయడం జరిగిందని, పిల్లలను పరీక్షించి మందులు అందజేశామన్నారు. పిల్లలు వ్యక్తి గత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించాలని, పొడి బట్టలు ధరించాలని, ఎట్టి పరిస్థితుల్లో బయటి ఆహార పదార్థాలు తీసుకోరాదని సూచించారు. అనంతరం పాఠశాలలో జరుగుతున్న సికిల్ సెల్ ఎనీమియా స్క్రీనింగ్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి, ప్రిన్సిపాల్



చైతన్య, స్టాఫ్ నర్సు ప్రసన్న, పరంగిణి, అరుణాదేవి, కృష్ణవేణి, స్రవంతి, వెంకటరమణ, మానస, అనసూర్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.




## న్యాయవాది సూర్నపాకకు సన్మానం



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త : ఇల్లెందు ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్‌గా నియమితులైన న్యాయవాది సూర్నపాక సత్యనారాయణను గురువారం ఇల్లెందులోని జెడ్పీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో ఆదివాసీ ప్రజాప్రతినిధులు, కోరం అభిమానులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు పూనెం సురేందర్, యశోద, సర్పంచులు కల్తి పద్మ, పాయం స్వాతి, చుక్కమ్మ, చాట్ల భాగ్యమ్మ, ఉపసర్పంచి తాటి రాంబాబు, కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, తాటి బిక్షం, ముక్తి కృష్ణ, బోళ్ల సూర్యం, చిల్ల శ్రీను, చెన్నబోయిన వెంకటేశ్వర్లు, యెరసంగి వెంకన్న, బండి సుధాకర్, బి.శారద, ప్రసన్న, గోనెల సిద్దయ్య, కుందన కృష్ణ, కోరం నగేష్‌లు పాల్గొన్నారు.

## రోడ్డు పనులకు శంకుస్థాపన



ఇల్లెందు, ప్రభాతవార్త : ఇల్లెందు మండలం ఒడ్డుగూడెం పంచాయతీ నుంచి చెన్నంగలగడ్డ వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ గురువారం శంకుస్థాపన చేశారు. రూ.1.80 కోట్ల అంచనా వ్యయంతో ఈ బీటీ రోడ్డు నిర్మించనున్నారు. ఒడ్డుగూడెం గ్రామంలోనే నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాన్ని కూడా ఎమ్మెల్యే రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల సమ్మె ప్రారంభం



టేకులపల్లి, ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెలో భాగంగా టేకులపల్లి ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో మండల జేఏసీ ఆధ్వర్యంలో సమ్మె ప్రారంభించినట్లు తెలిపారు. గురువారం గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె న్యాయబద్ధమైనదని, వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని పీఏసీఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్‌రావుతో పాటు పలువురు నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు డి. ప్రసాద్, జె. సుందర్, ఎం.సతీష్, ఎస్ నాగేశ్వరావు, ఎం. బీమ్సు, బి.వీరన్న, బి. బాలు, మహేష్, నాగరాజు, ఎర్రయ్య, ఆశోక్, ప్రవీణ్, యశోద, సమ్మక్క, కళావతి తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్‌తోనే గిరిజనుల అభివృద్ధి సాధ్యం

*దమ్మపేటరూరల్,జులై 6 ప్రభాతవార్త :*

ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన వాగ్ధానాన్ని నిలబెట్టుకొని మాటతప్పకుండా పోడు సాగుదారులకు పోడుపట్టాలిచ్చిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్ కే దక్కుతుందని, గిరిజనుల అభివృద్ధి కెసిఆర్‌కే సాధ్యమని శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. గురువారం పలు పంచాయితీల పరిదిలో ఉన్న పోడు గిరిజనులకు పోడు పట్టాల పత్రాల పంపిణీలో మాట్లాడారు. గురువారం లింగాలపల్లి, జమేదారు బంజర, మల్కారం, రాచూరుపల్లి, మారప్పగూడెం,ా ఎద్దగొల్లగూడెం పంచాయితీలలో గిరిజనులందరికీ పత్రాలు అందించారు. పంచాయితీలలో గిరిజనులు పూలవర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. లింగాలపల్లి కి 200, జమేదారు బంజరకు 193, పార్కలగండి 70, పెద్దగొల్ల గూడెం, రాచూరుపల్లి, మల్కారం పంచాయితీలలో 200 పోడుపట్టాలు పంపిణీ చేశారు. నియోజకవర్గ పరిదిలో దాదాపుగా 10వేల వరకు పోడుపట్టాలు అందించారు. ఎంఎల్‌ఏ మాట్లాడుతూ ఇప్పటి వరకూ ఏ ప్రభుత్వం చేయని సాహసమైన కార్యక్రమాన్ని బిఆర్‌యస్ ప్రభుత్వం చేపట్టిందన్నారు.



**కెసిఆర్‌కు అశ్వారావుపేట పై మక్కువ ఎక్కువ**

రాష్ట్రంలో ఎందరో గిరిజన శాసనసభ్యులు ఉన్నప్పటికీ తనతో ఉన్న చనువు మేరకు అడిగిన వెంటనే గిరిజనులకు పోడు పట్టాల పంపిణీకి శ్రీకారం చుట్టారని ఎంఎల్‌ఏ తెలిపారు. ఈ నియోజక వర్గం పై ప్రత్యేక దృష్టి సారించారని ,అందుకే మన నియోజకవర్గానికి వచ్చిన ఆర్థిక నిధులు మరే ఇతర నియోజకవర్గాలకు అందించలేదని అన్నారు. యోజకవర్గ కేంద్రంలో అధునాతన వైద్యసేవలు అందుబాటులోకి తెచ్చారని, కెసిఆర్‌తో తనకున్న ప్రత్యేక సాన్నిహిత్యం వల్లనే ఇవన్నీ సాధ్యమయ్యాయని తెలిపారు.

**మళ్ళీ మెచ్చానే ఎంఎల్‌ఏ కావాలి**

గిరిజనుల కష్టసుఖాలు తెలిసిన వ్యక్తిగా , ఇచ్చిన మాట ప్రకారంగా మాటనిబెట్టుకున్నారని, జలవాగు ఆంధ్రా సరిహద్దు కావడంతో కనీసం సిసిరోడ్డు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే వెంటనే సిసిరోడ్డు పనులు ప్రారంభించారని , అందుకే మళ్ళీ ఈ అశ్వారావుపేట స్థానానికి మెచ్చా నాగేశ్వరరావును కోరుకుంటున్నట్లు గిరిపుత్రులు ఆనందంతో తెలిపారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి పైడి వెంకటేశ్వరరావు, యంపిపి సోయం ప్రసాద్, వైస్ యంపిపి దారా మల్లిఖార్జునరావు, రైతుబంధుసమితి జిల్లా అధ్యక్షులు రావు జోగేశ్వరరావు, దమ్మపేట ఉపసర్పంచ్ దారా యుగంధర్, బిఆర్‌యస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డాకుల రాజేశ్వరరావు, పంచాయితీ ల సర్పంచ్ లు కొర్సా సాగర్, పాశం సుగుణ, తోట నాగమణి, తోట రాజు, కుునసోతు రూప్‌సింగ్, యంపిటిసిలు నాయుడు శ్రీను, మల్కారం నాయకులు అంకత మహేశ్వరరావు, కొయ్యల అచ్యుతరావు, తిరువీదుల జేమ్స్, వీరయ్య, బుద్దే కోటేశ్వరరావు, జలగం వాసుబాబు, యంపిడివో నాగేశ్వరరావు, తహశీల్దార్ స్వామి, సిఐ బాలకృష్ణ, పంచాయితీ కార్యదర్శులు వేణు, మహిందర్, బాషా, శివ తదితరులు పాల్గొన్నారు.

## గాయిత్రీ ఆశ్రమంలో శాఖాంబరి ఉత్సవాలు

*దమ్మపేటరూరల్,జులై 6 ప్రభాతవార్త :*



ఈ నెల 8వతేదీ శనివారం స్థానిక గాయత్రీ ఆశ్రమంలో కొలువైయున్న గాయిత్రీ అమ్మవారికి శాఖాంబరి అలంకరణతో ఉత్సవాలు జరుపనున్నట్లు ఆశ్రమ వ్యవస్థాపకులు ప్రేమ్‌సుస్థిర మూర్తీజీ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న భక్తులందరూ శుక్రవారం తాజా కూరగాయలు తీసుకొని, వాటిని శుభ్రం చేసి రాత్రిసమయం వచ్చేసరికి గాయిత్రీ ఆశ్రమంలో అందజేయాలని ఆయన కోరారు. అమ్మవారికి అలంకరణ చేసిన తదుపరి ప్రత్యేకపూజలు చేపడతామని అన్నారు. భక్తుల దర్శనార్థం అమ్మవారు శాఖాంబరి అవతారంలో భక్తులకు దర్శనం ఇస్తారు. ఈ రోజు మొత్తం అమ్మవారు దర్శనం అవకాశం ఉంటుందన్నారు. అనంతరం అట్టి కూరగాయలతో మరుసటి రోజున కదంబ ప్రసాదం తయారుచేసి భక్తులకు అందజేస్తారన్నారు. కావునా భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపను పొందాలని కోరారు.

**ఆదివారం బోణాల ఉత్సవాలు :**

ఆదివారం ఉదయం 9గంటలకు స్థానిక మహాలక్ష్మి అమ్మవారి దేవాలయం నుండి భవానీ గురుస్వామి మిడతా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో గాయిత్రీ ఆశ్రమానికి బోనాలతో భక్తులు రానున్నారని సుస్థిర మూర్తీజీ తెలిపారు. తెలంగాణ ఆడపడుచులు సాంప్రదాయకంగా మట్టికుండలో భోణాలు ఎత్తుకొని అత్యంత భక్తి శ్రద్ధలతో అమ్మవారి వద్దకు పాదయాత్రగా రావాలని ,ఇట్టి భక్తి కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు. క్రొత్త మట్టికుండకు పసుపుకుంకుమలతో అలంకరించి, వాటి చుట్టూ వేప రెమ్మలతో అమర్చాలని అన్నారు. ప్రతి అడపడుచూ కళ్ళకు పసుపుతో, నుదుట ఎర్రని కుంకుమబొట్టుతో, చేతినిండా గాజులు ఎర్రవి ధరించి సాక్షాత్తు అమ్మవారి ప్రతిబింబం దర్శనం ఇచ్చేలా మహిళలు అలంకరించుకొని అమ్మవారికి భోణాలు సమర్పించాలని కోరారు. ఆశ్రమానికి చేరిన తర్వాత భోణం పై ఉన్న ప్రమిదలో 9 వత్తులు వేసి దీపారాధన చేసి ఆమ్మవారికి ప్రదక్షిణలు చేయాలని, అనంతరం కదంబ ప్రసాదం స్వీకరించాలని కోరారు.

## తుర్కపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షురాలిగా జ్యోతి నియామకం

*తుర్కపల్లి, ప్రభాతవార్త :*

తుర్కపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా బోరెడ్డి జ్యోతి అయోధ్యరెడ్డిని టీపీసీసీ అధ్యక్షులు నియమించారు. గురువారం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్‌గౌడ్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆమెను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షురాలు మాట్లాడుతూ .. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాదల్ మండల అధ్యక్షుడు తలారి అశోక్, మండల కాంగ్రెస్ నాయకులు గడ్డమీది యాదగిరి, కోట సురేష్, భూక్యా రమేష్‌నాయక్, బండారి శ్రీనివాస్, దగడ్ రమేష్ పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి



*అశ్వారావుపేట రూరల్, జూలై 6 ప్రభాతవార్త:*

గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేసి కనీస వేతన అమలు చేయాలని సిఐటియు నాయకులు పిట్టల అర్జున్ డిమాండ్‌చేశారు. పలు డిమాండ్‌ల సాధనలో భాగంగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పంచాయతీ కార్మికులు విధులను బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు. ఈ సంరద్భంగా సమ్మె శిబిరం వద్ద అర్జున్ మాట్లాడుతూ పిఆర్‌సిలో నిర్ణయించిన మినిమమ్ బేసిక్ వేతనం రూ.19వేలు ఇవ్వాలని, కారోబార్ బిల్ కలెక్టర్‌లను సహాయక కార్యదర్శులుగా నియమించాలని, జీవోనెంబర్ 51ని సవరించాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, ప్రమాదశాత్తు కార్మికుడు మరణిస్తే రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, 8గంటల పని దినాన్ని అమలు చేయాలని, కేంద్రం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అప్పన్న, కామేశ్వరావు, నందు, నర్సింహారావు, వెంకటప్పయ్య, ముత్తారావు తదితరులు పాల్గొన్నారు.

## పోడు పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మెచ్చా



*అశ్వారావుపేట అర్బన్, జూలై 6 ప్రభాతవార్త:*

మండలంలోని పలు గ్రామాలకు చెందిన పోడు సాగుదారులకు స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు చేతుల మీదుగా గురువారం పట్టాలను పంపిణీ చేశారు. మండలంలోని అనంతారం, గాండ్లగూడెం, నారాయణపురం పంచాయతీలోని పెంచికలపాడు, మల్లాయిగూడెం పంచాయతీలోని దిబ్బగూడెం గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే పోడు భూములకు చెందిన పట్టా పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. కాగా ప్రతీ గ్రామంలో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. మహిళలు తీసుకువచ్చిన బతుకమ్మలను ఎమ్మెల్యే ఎత్తుకున్నారు. ఈ సందర్భంగా మెచ్చా మాట్లాడుతూ గిరిజనుల అభ్యున్నతికి ముఖ్యమంత్రి కెసిఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. పోడు సాగుదారులు ఎప్పటి నుండే పట్టాలు కోసం ఎదురు చూస్తుండగా ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన హామీ మేరకు పట్టాలు ఇచ్చారని అంతే కాకుండా రైతు బంధు ఇస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి, మాజీ ఎంపిపి బరగడ కృష్ణ, బిఆర్ఎస్ నాయకులు బండి పుల్లారావు, యుఎస్ ప్రకాషరావు తదితరులు పాల్గొన్నారు.




## పెంపుడు కుక్కలకు ఉచితంగా రేబిస్ వ్యాక్సిన్

*దమ్మపేట, జూలై 6 ప్రభాతవార్త:*



ప్రపంచ జునోసిస్‌డే సందర్భంగా పశువైద్యశాల దమ్మపేటలో పెంపుడు కుక్కలకు గురువారం ఉచిత యాంటీ రేబిస్ టీకాలు వేశారు. పశువైద్యులు డాక్టర్ ఎం రమేష్‌బాబు ఆధ్వర్యంలో పెంపుడు కుక్కలకు ఈ టీకాలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెంపుడు జంతువులతో సన్నిహితంగా మెలిగేటప్పుడు జుకోటిక్ వ్యాధి బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తల్లో బాగంగా ఈ వ్యాక్సిన్ ఇవ్వనున్నట్లు తెలిపారు. పశువుల నుండి మనుషులకు సంక్రమించే వ్యాధుల పట్ల మనుషులందరూ జాగ్రత్త వహిచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, లయన్స్‌క్లబ్ బాధ్యులు అచ్చం వెంకటేశ్వరావు, రైతులు, పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేతనాలు పెంచాలని పంచాయతీ కార్మికుల సమ్మె



*దమ్మపేట, జూలై 6 ప్రభాతవార్త:*

వేతనాలు పెంచాలని కోరుతూ మండలంలోని పలు గ్రామ పంచాయతీ కార్మికులు రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు తమ తమ విధులను బహిష్కరించి కార్యాలయం ముందు బైఠాయించి సమ్మె చేపట్టారు. మండల కేంద్రం దమ్మపేటతో పాటు మండలంలోని మారప్పగూడెం, పట్వారిగూడెం, పార్కెలగండి, బాలరాజుగూడెం, ఆకినేపల్లి, గండుగులపల్లి, జగ్గారం, శ్రీరాంపురం, నాచారం, అంకంపాలెం, వడ్లగూడెం, కొమ్ముగూడెం, మొండివర్రె తదితర 31 గ్రామ పంచాయతీలలో కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. ఎన్నో ఏండ్లుగా పనిచేస్తున్న కార్మికుల న్యాయమైన డిమాండ్‌లు ప్రభుత్వం గుర్తించి పరిష్కరించాలని, వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. న్యాయమైన హక్కులను అమలు చేసే వరకూ సమ్మె కొనసాగిస్తామని కార్మికులు పేర్కొన్నారు. ఈ కార్యకమంలో పెంకి ప్రభాకర్, ఆకుల వెంకటేశ్వరావు, గూడ వెంకటేశ్వరావు, మహేష్, మాధవరావు, అర్జున్, గోదా నాగేశ్వరరావు, మోహన్‌రావు, బసవయ్య, పందేటి చెన్నారావు, చిన్న పాల్గొన్నారు.

## పెంపుడు జీవాలకు టీకాలు




*అశ్వారావుపేట రూరల్, జూలై 6 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గురువారం జునోసిస్‌డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పశువైద్యశాలలో పెంపుడు కుక్కలకు వ్యాధినిరోధక టీకాలు వేశారు. పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి 70 కుక్కలకు రేబిస్ టీకాలు ఉచితంగా వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మారుతున్న వాతావరణం నేపధ్యంలో పెంపుడు జంతువుల విషయంలో ఎటువంటి అనుమానాలు వచ్చినా స్థానిక పశువైద్యశాలకు తరలించి సకాలంలో వైద్యం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు దుర్గారావు, జూపల్లి బ్రహ్మారావు, కొఠారు చలపతిరావు, యుఎస్ ప్రకాషరావు, మోహన్‌రావు, డాక్టర్ స్వప్న, సిబ్బంది భవాని, నాగేంద్ర, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నోట్‌బుక్స్ పంపిణీ



వైరా,జులై06,ప్రభాతవార్త:

వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని గొల్లపూడి ప్రాధమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పెనుగొండ ఉపేందర్, వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్2, నంబూరి మధుసూదనరావు, గజ్జల కృష్ణమూర్తి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.సత్యనారాయణ, లయన్స్ సభ్యులు, గ్రామస్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులు నిరసన దీక్షలు



వైరా,జులై06,ప్రభాతవార్త:

వైరా మండల కేంద్రంలో గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని స్థానిక ఎంపిడివో కార్యాలయం ముందు పారిశుద్ధ్య కార్మికులు నిరసన దీక్షలు చేపట్టారు. సంఘం నాయకులు మాట్లాడుతూ గ్రామపంచాయతీల్లో దశాబ్దాల కాలంగా పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతనం అందడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీల్లో వెట్టిచాకిరి పని చేయిస్తున్నారని విమర్శించారు. కార్మికులకు కనీస వేతనం రూ.20వేలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. అర్హులైన కార్మికులను అసిస్టెంట్ సెక్రటరీలుగా నియమించాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులకు హెల్త్ స్కీమ్స్ ఇన్సూరెన్స్ పథకం అమలు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఆళ్ళ శ్రీనివాసరావు, కార్యదర్శి కొరివి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు తోట రామకృష్ణ, సభ్యులు ఖమ్మంపాటి మహేష్, వై.వెంకటనారాయణరెడ్డి, కోలా సునీల్, సంగీతపు నరసింహ, బాణాల వీరబ్రహ్మాచారి, తేళ్ళపుట్ట కిరణ్, చిరంజీవి, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత ట్యూషన్స్ సెంటర్ ప్రారంభం

వైరా,జులై06,ప్రభాతవార్త:



వైరా మండలం పుణ్యపురం గ్రామంలో అభయ ఫౌండేషన్, శ్రీరూరల్ డవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ట్యూషన్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గ్రామ సెక్రటరీ మల్లికార్జున్‌రావు పాల్గొని మాట్లాడుతూ గ్రామంలో ట్యూషన్ సెంటర్ ఏర్పాటు చేయడం చాలా సంతోషకరంగా ఉందని, కావున విద్యార్థులందరూ ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ప్రాథమిక పాఠశాల హెడ్‌మాస్టర్ శనత్‌కుమార్ మాట్లాడుతూ మన గ్రామంలోనే పిల్లల కోసం ఇంత మంచి అవకాశం కల్పించిన రూరల్ డవలప్‌మెంట్ సొసైటీ, అభయ ఫౌండేషన్ వారికి ధన్యవాదాలు తెలిపారు. తోటి ఉపాధ్యాయులు హరిబాబు, హసీనా, ధనలక్ష్మి, భాగ్యమ్మ, అభయ ఫౌండేషన్ టీచర్ ఉదయ్, రూరల్ డవలప్‌మెంట్ సొసైటీ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రామదాసు విద్యార్థులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన విజయాబాయి





కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 6

సింగరేణి మండలం బోటితండాలో టూవీలర్‌పై నుండి పడి మృతి చెందిన బానోతు బిక్కు, అదేవిధంగా అనారోగ ్యంతో మృతి చెందిన సక్కుబాయి భౌతికకాయాలను గురువారం కాంగ్రెస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకురాలు బానోతు విజయాబాయి, నేతలు నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు అదేవిధంగా మాణిక్యారంలో కాంగ్రెస్ కార్యకర్తలను కలిసారు.చీమలపాడులోని కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాటి నర్సయ ్య ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ కార ్యక్రమంలో ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు గుగులోతు శ్రీనునాయక్, రవీందర్, సక్రు, కడియం సుధాకర్, హేమ్లానాయక్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ సిబ్బంది సమ్మె నోటీసు



కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 6

సింగరేణి మండలం బాగ్యనగర్‌తండా సర్పంచ్ ఇస్లావత్ సుజాత బన్సీలాల్‌కు గురువారం పంచాయతీ సిబ్బంది నిరవధిక సమ్మెలో పాల్గొంటున్నట్లు సమ్మె నోటీసు అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీలలో పనిభారం అధికం అయిందని, వేతనాలు పెంచాలని, డిమాండ్లతోపాటు పలు సమస్యల పరిష్కారానికి సమ్మె చేస్తున్నట్లు చెప్పారు. జీవో నంబర్ 51 తీసుకవచ్చి మల్టీపర్పస్ వర్కర్ విదానాన్ని ప్రవేశపెట్టటం అన్యాయం అన్నారు జీవో నెంబర 60 ప్రకారం నిర్ణయించిన వేతనాలను వర్తింపచేయాలని అన్నారు జెఏసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో పాల్గొంటున్నట్లుచెప్పారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది హేమచంద్, రాందాస్, బానోతు రమేష్, గణేష్, భూక్యా రాధ, రాంసింగ్, బానోతు నందా తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

కామేపల్లి, జూలై 6 ప్రభాతవార్త:



గ్రామ పంచాయితీ వర్కర్ల సమస్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి చిత్తశుద్ధిని చాటుకోవాలని జిల్లా సీఐటీయు ప్రధాన కార్యదర్శి కళ్యాణ వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి తుమ్మ విష్ణు డిమాండ్ చేశారు.న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట గురువారం నిరవధిక సమ్మెను ప్రారంభించారు. జిల్లా సీఐటీయు ప్రధాన కార్యదర్శి కళ్యాణ వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి తుమ్మ విష్ణులు మాట్లాడుతూ పీఆర్సీలో నిర్ణయించిన మినిమం బేసిక్‌ను రూ.19వేలు వేతనంగా చెల్లించాలని డిమాండ్ చేశారు.కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయక కార్యదర్శులుగా నియమించాలని కోరారు.ప్రమాదంలో మరణించిన కార్మికుని దహన సంస్కారాలకు రూ.30వేలు ఆర్థిక సహాయంను అందజేయాలని, కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, ఇన్సూరెన్స్ పథకాన్ని రూ.5లక్షలు పెంచాలని డిమాండ్ చేశారు.8గంటల పని విధానాన్ని అమలు చేయాలని, వారాంతపు సెలవులు, జాతీయ ఆర్జిత సెలవు దినాలను అమలు చేయాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 4లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, గ్రామ పంచాయితీ సిబ్బందికి అన్ని కార్మిక చట్టాలు అమలు చేయాలని కోరారు.ప్రమాద వశాత్తూ మరణించిన సిబ్బంది కుటుంబానికి రూ.10లక్షలు నష్టపరిహారాన్ని ప్రభుత్వమే ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆదివాసీ సంఘం నాయకులు దుగ్గి కృష్ణ, బాదావత్ శ్రీను, వింజం నాగభూషణం, అంబటి శ్రీనివాస్‌రెడ్డి,గ్రామ పంచాయతీ వర్కర్ల సంఘం నాయకులు నరాటి నాగేశ్వరరావు,శీలపాక శేషయ్య, కన్నెబోయిన హనుమంతరావు, బి.బద్యా, రాందాస్, ఆర్.కృష్ణ,అజ్మీరా రమేష్ నాయక్,పెరుగు శ్రీను,అజ్మీర నవీన్,అజ్మీరా భక్తియా,వర్ల ఇసాక్,జర్పుల దశరథ్,మేకల రామారావు,వీరు,మల్లెంపాటి వెంకటేశ్వర్లు, మూడ్ సురేష్,రామా,హతిరాం,పోలెపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.




## బాధిత కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ నేతలు



కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 6

సింగరేణి మండలం బోటితండా పంచాయతీ చింతలతండా, గంగారం తండాలకు చెందిన బాదిత కుటుంబాలను గురువారం మండల బిఆర్ఎస్ అద్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, ఎంపిపి మాలోతు శకుంతలతో పాటు పలువురు నేతలు పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతి చెందిన బానోతు బిక్కు, అనారోగ్యంతో మృతి చెందిన భూక్యా సక్కుల పార్ధివ దేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, సంత చైర్మన్ అడ్డగోడ అయిలయ్య, అజ్మీర వీరన్న, సర్పంచ్‌లు మాలోతు కిషోర , దర్మసోతు మౌనిక, బానోతు సక్రాం, మర్సకట్ల రోశయ్య, వాంకుడోతు నరేష్, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక గౌస్‌పాషా, భూక్యా రాంకిషోర్‌నాయక్, బానోతు ప్రసాద్, అజ్మీర బిక్కులాలు,స్తానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ సిబ్బంది నిరవధిక సమ్మె



కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 6

ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జివో నెంబర్ 51ను రద్దు చేసి జీవో నెంబర్ 60ని అమలు చేయాలని కోరుతూ మండల పరిషత్ కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ సిబ్బంది గురువారం నిరవధిక సమ్మెను ప్రారంభించారు. ఈ సందర్బంగా యూనియన్ నేతలు మాట్లాడుతూ పంచాయతీ సిబ్బందిని పర్మినెంటు చేయడంతోపాటు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వేతనాలు ఇవ్వాలన్నారు. పిఆర్‌సిలో నిర్ణయించిన మినిమమ్ బేసిక్‌ను రూ. 19వేల వేతనంగా చెల్లించాలని, స్వీపర్లకు రూ. 15600, పంపు ఆపరేటర్లు, ఎలక్ట్రీషియన్లు, డ్రైవర్లు, కారోబారు, బిల్‌కలెక్టర్లకు రూ. 19500 ఉండాలని డిమాండ్‌చేసారు. మల్టీ పర్పస్ వర్కర్ విదానాన్ని రద్దుచేయాలని. పాత కేటగిరి అన్నింటిని యదావిధిగా కొనసాగించాలన్నారు. విధి నిర్వహణలో మృతి చెందిన వారి కుటుంబానికి పది లక్షల రూపాయల నష్టపరిహారాన్ని ప్రభుత్వం అందజేయాలన్నారు అదేవిధంగా ఆదాయం ఉన్న పంచాయతీలలో వేతనాల పెంపుకు అనుమతివ్వడంతోపాటు 8 గంటల పనిదినాన్ని వారాంతపు సెలవులను అమలు చేయాలన్నారు. పంచాయతీ సిబ్బందికి అన్ని కార్మికచట్టాలను అమలుచేస్తూ ట్రాక్టర డ్రైవర్లకు పంచాయతీల ద్వారానే డ్రైవింగ్ లైసెన్స్‌లు ఇవ్వడం, ఏడాదికి 3 జతల యూనిఫారాలు ఇతర సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ నాగేశ్వరరావు, ఎస్‌కె హుస్సేన్, గుగులోతు శ్రీను, కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రాందాస్ నాయక్

కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 6



బిసి కాలనికి చెందిన వాడేపల్లి ఉపేందర్ - కనకమహాలక్ష్మి దంపతులను గురువారం టిపిసిసి సభ్యులు మాలోతు రాందాస్ నాయక్, నాయకులు ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో సింగరేణి కాంగ్రెస్ ఎస్‌సి సెల అద్యక్షులు మేదరి వీరప్రతాప్ టోనీ,తాజుద్దీన్, తోటకూరి రాంబాబు, పెద్దమ్మ బాబు,జాని తదితరులు పాల్గొన్నారు

## జీపీ కార్మికుల సమ్మెకు ఏఐటీయూసీ మద్దతు



సత్తుపల్లి, జూలై 6, ప్రభాతవార్త:
గ్రామ పంచాయతీలలో పని చేస్తున్నటువంటి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట విధులు బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు. సమ్మెకు ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకూరి రామకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు తడికమళ్ల యోబులు శిబిరం వద్దకు వెళ్లి సంఘీభావం తెలిపారు. పంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి జీఓ నెంబర్ 51 మల్టీ పర్పస్ వర్కర్స్ శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని, తక్షణమే 51 జీవోను రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే కార్మికులకు రూ. 10 లక్షల ఇన్సూరెన్స్, ఈఎస్, పీఎఫ్ వంటి సౌకర్యం కల్పించాలని, కార్మికులకు పండుగ సెలవులు కొనసాగించాలని, పెరిగిన నిత్యవసర ధరలకు అ నుగుణంగా వేతనాలు చెల్లించాలని రామకృష్ణ, యోబులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ సంఘం నాయకులు పెనుగొండ చెన్నారావు, బి. రమేష్, సర్వేశ్వరరావు, రవి, కోటేశ్వరరావు, మారేశ్వరరావు, టి. రమేష్ పాల్గొన్నారు.

## సింగరేణి బాంబ్ బ్లాస్టింగ్‌కు బెంబేలెత్తుతున్న వెంగళరావు కాలనీ వాసులు

*బాంబ్ బ్లాస్టింగ్ బాధితులకు కాంగ్రెస్ అండగా ఉంటుంది*
*కాంగ్రెస్ నాయకులు డా. మట్టా*

సత్తుపల్లి, జూలై 6, ప్రభాతవార్త:
సత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెన్ కాస్టు గనిని ఆనుకొని ఉన్న వెంగళరావు కాలనీ వాసులకు ప్రతి రోజు బొగ్గు వెలికి తీయడానికి ఉపయోగించే బాంబ్ బ్లాస్టింగ్ వల్ల వెంగళరావు కాలనీలో నివశిస్తున్న పిల్లలు, పెద్దలు, వృద్ధులు ఈ శబ్దాలకు బెంబేలెత్తుతున్నారు. ఒకానొక సమయంలో వెంగళరావునగర్ కాలని వాసుల ఇండ్లు స్లాబ్‌ల పై పెచ్చులు





సైతం రాలి పడుతున్నాయని, కిటికీలు, అద్దాలు సైతం పగులుతున్నాయని, ఇక్కడ నివశించడానికి చాలా భయాందోళనగా ఉందని, ఏ సమయంలో ఈ బాంబ్ బ్లాస్టింగ్‌ల వల్ల ప్రమాదాలు జ రుగుతాయోనని బిక్కుబిక్కు మంటూ జీవించాల్సి వస్తుందని కాలనీ వాసులు ఆందోళన చెందుతున్నారు. సత్తుపల్లి జేవీఆర్, కిష్టారం ఓసీలలో ఉత్పత్తి అయ్యే బొగ్గు ద్వారా సంస్థ కోట్లాది రూపాయల ఆధాయాన్ని గడిస్తున్నారు తప్ప మమ్ముల్ని పట్టించుకునే నాధులే లేరని వెంగళరావు కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. బాంబ్ బ్లాస్టింగ్‌ల వల్ల ఇబ్బందులు పడుతున్న కాలనీ వాసులను జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, డా. రాఘమయిలు, జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ కాలనీని సందర్శించి కాలనీలో ప్రజలతో మాట్లాడారు. బాంబ్ బ్లాస్టింగ్‌ల వల్ల నష్టం జరిగిన ఇళ్లను పరిశీలించి కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉంటుందని, మీకు న్యాయం జరిగే వరకు పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగిస్తామని బాధితులకు హామీ ఇచ్చారు. సింగరేణి యాజమాన్యం చూయించిన లెక్కల కంటే నష్టపోయిన ఇండ్లు చాలా ఉన్నాయని, వాటిని ఆధారాలతో పాటు సింగరేణి అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. నా తొలి రాజకీయ అరంగేట్రం చేసిన వెంగళరావు కాలనీని మరిచిపోనని, సింగరేణి బాధితులకు పార్టీ అండగా ఉంటుందని దయానంద్, రాగమయిలు హామీ ఇచ్చారు. వెంగళరావు కాలనీవాసులందరికీ ఉచిత హెల్త్ కార్డులు అందజేశారు. కాంగ్రెస్ మానిఫెస్టోలో అభివృద్ధి కార్యక్రమాల కరపత్రాలను అందజేశారు.

**వరినారు మళ్లలో డా. మట్టా :**
మండల పరిధిలోని సదాశివునిపాలెం గ్రామంలో వ్యవసాయ కూలీలు వరి నారు పీకి నాట్లు వేసే కార్యక్రమంలో తాను సైతం వారితో భాగస్వామ్యులై డా. మట్టా దయానంద్ నారు పీకారు. రానున్న కాలంలో ఇందిరమ్మ రాజ్యం కోసం మీరంతా కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని మహిళా రైతు కూలీలకు పిలుపునిచ్చారు. అలాగే మహిళలు చేస్తున్న పనులకు రోజు వారి కూలీ ఎంత వస్తుందని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే వారి కుటుంబ పరిస్థితులు, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. త్వరలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, పార్టీ పూర్తి స్థాయిలో పేదలకు అండగా ఉంటుందని డా.దయానంద్ కూలీలతో అన్నారు. ఆయన వెంట మొరిశెట్టి సాంబ శివరావు, ఇమ్మనేని ప్రసాద్, అలవాల కరుణాకర్, దొడ్డా శ్రీనివాసరావు, గంగి శెట్టి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## భోజన కార్మిక సమస్యలు తక్షణమే పరిష్కరించాలి



పెనుబల్లి, జూలై 06, ప్రభాతవార్త
మధ్యాహ్న భోజన కార్మిక సమస్యలు తక్షణమే పరిష్కరించాలని గురువారం ఎంఈఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, పెనుబల్లి మండల కేంద్రం ఎంఈఓకి మధ్యాహ్న భోజన కార్మికులు టోకెన్ సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా సీఐటియు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు చలమాల విఠల్‌రావు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులను తక్షణమే ఇవ్వాలని, జీఓ నెంబర్ ఎంఎస్ 8 ప్రకారం పెంచని వేతన ఏరియాల్స్‌ని తక్షణమే ఇవ్వాలని, గుర్తింపు కార్డు ప్రొసిడింగ్ ఆర్డర్స్ ప్రభుత్వం తక్షణమే ఇవ్వాలని, ప్రమాదభీమా, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ఎటువంటి షరతులు లేకుండా బ్యాంక్ ఋణాలివ్వాలని తదితర సమస్యలను పరిష్కారం కోసం ఈ నెల 10, 11, 12 తేదీల్లో టోకెన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భోజన కార్మిక సంఘం నాయకులు ధనలక్ష్మి, దుర్గమ్మ, అలివేలు, నేలమ్మ, గడ్డం రాణి, చావల్ లక్ష్మి, ధనమ్మ, చావాల వెంకటేశ్వరరావు, లక్ష్మి, గడ్డం అన్నపూర్ణ తదితరులు పాల్గొని సమ్మె నోటీజ్ అందజేశారు.

## రమేష్ స్కై స్కూల్‌కు ప్రభుత్వ అనుమతి

పెనుబల్లి, జూలై 06, ప్రభాతవార్త
మండల కేంద్రంలో కొత్తగా ప్రారంభించిన రమేష్ స్కై స్కూల్‌కు ప్రభుత్వం నుండి 1 నుండి 10వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం తరగతులు నడుపుటకు ప్రభుత్వం నుండి ఓపెనింగ్ పర్మిషన్ వచ్చినట్లు విద్యాశాఖ అధికారి సిహెచ్. వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ స్కై స్కూల్ కరస్పాండెంట్ కురువేటి రమేష్‌బాబు మాట్లాడుతూ విద్యార్థులకు అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తూ వ్యక్తిగత వికాసంతో పాటు ఫ్యూచర్ గైడెన్స్ గురించి సలహాలు అందించి, వ్యక్తిగత వికాసంతో పాటు గైడెన్స్ గురించి సలహాలు అందించి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తామని రానున్న పోటీకాలంలో విద్యార్థులు మానసికంగా తయారు చేస్తామని, రానున్న పోటీకాలంలో విద్యార్థులను సైంటిస్టులుగా, డాక్టర్లుగా, ప్రభుత్వ ఉద్యోగులుగా, స్టాఫ్ నర్స్‌లుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని మండలంలోని విద్యార్థుల తల్లిదండ్రులు ఉపయోగించుకోవాలని కోరారు.

## మాజీ సీఎం చంద్రబాబుని కలిసిన దేశం నేతలు



సత్తుపల్లి, జూలై 6, ప్రభాతవార్త:
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని మంగళగిరిలోని ప్రాంతీయ కార్యాలయంలో సత్తుపల్లి తెలుగుదేశం నేతలు గురువారం కలిశారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని తెలుగుదేశం పార్టీ అనుబంధ తెలుగు మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పోట్రు సరస్వతి , సత్తుపల్లి నియోజకవర్గ సీనియర్ దేశం నాయకులు పోట్రు రామారావు, బొంతు భాస్కర్‌రావు, రాంబాబు, రమేష్ తదితరులు పార్టీ కార్యాలయంలో ఆయనను కలిసి ఖమ్మం జిల్లాలోని తెలుగుదేశం పార్టీ ప్రగతి చర్చలు జరిపారు. గతంలో సత్తుపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉండేదని, రానున్న ఎన్నికలలో సత్తుపల్లి నియోజకవర్గంతో పాటు ఖమ్మంజిల్లాలో తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవం కోసం తామంతా గట్టిగా కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా వారు చంద్రబాబు నాయుడికి వివరించారు. తెలంగాణ లో తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవం కోసం అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని, తమ్ముళ్లకు, తెలుగు మహిళలకు, పార్టీ అభిమానులకు భవిష్యత్‌లో ఏ అవసరాలు వచ్చినా తాను మీ వెంట ఉంటానని చంద్రబాబునాయుడు హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.




## పంచాయితీ కార్మికుల సమ్మెకు ఐఎఫ్‌టియూ మద్దతు



కల్లూరు, జూలై 06, ప్రభాతవార్త
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయితీ కార్మికుల సమ్మెకు మద్దతుగా భారత కార్మికుల సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు) ఖమ్మం జిల్లా నాయకులు కె. పుల్లారావు, ఐఎఫ్‌టియు కల్లూరు నాయకులు జే. మాల్యాద్రి మాట్లాడుతూ గ్రామపంచాయితీ కార్మికులు దశాబ్దాలుగా శ్రమ దోపిడికి గురవుతున్నారని, పంచాయితీ కార్మికుల అందరిని రాష్ట్ర గవర్నమెంట్ వెంటనే పర్మినెంట్ చేయాలని, కార్మిక చట్టాలు అమలు చేయాలని, పనిభద్రత కల్పించాలని, ప్రమాదంలో మరణించిన ప్రతి కార్మికులకు ప్రభుత్వం నుంచి రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియో కార్మికుల కుటుంబాలను ఇవ్వాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కనీస వేతనం రూ. 19500లు ఇవ్వాలని, కారోబార్ బిల్ కలెక్టర్‌లను సహాయ కార్యదర్శిగా నియమించాలని తదితర డిమాండ్లతో మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన రేషన్ డీలర్లు

కల్లూరు, జులై 06, ప్రభాతవార్త



కల్లూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఆరు మండలాల్లో 48 మంది కొత్త రేషన్ డీలర్లు బాధ్యతలు చేపట్టారు. ఏన్కూరు మండలంలో ముగ్గురు, తల్లాడ మండలంలో ఏడు, కల్లూరు మండలంలో 9, సత్తుపల్లి మండలంలో 12, వేంసూరు మండలంలో 8, పెనుబల్లి మండలంలో 9 మొత్తం 48 మంది డీలర్లు ఆయా గ్రామాలలో చౌక ధరల దుకాణంలో రేషన్ బియ్యం అమ్ముటకు నేటి నుంచి ప్రజలకు బియ్యాన్ని అందిస్తారని ఆర్డిఓ సీహెచ్. సూర్యనారాయణ తెలిపారు. ఎలాంటి అవకతవకలు పాల్పడిన ప్రజల నుంచి ఫిర్యాదులు అందిన చర్యలు తీసుకుంటామని ఆయన ఈ సందర్భంగా నూతన డీలర్లకు ఆదేశాలు ఇచ్చారు. కావున ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి బియ్యం అందించాలని పేర్కొన్నారు.

## పెంపుడు కుక్కలకు ఉచిత వ్యాక్సిన్లు



కల్లూరు, జులై 06, ప్రభాతవార్త
కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాల్లో ప్రపంచ జ్యునాసిస్ దినోత్స వం సందర్భంగా మండలంలో పలు గ్రామాల్లో పెంపుడు కుక్కలకు ఉచిత వ్యాక్సి న్లు వేస్తున్నట్లు పశు వైద్యాధికారిణి మమత తెలిపారు. గురువారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో పెంపుడు కుక్కలకు వ్యాక్సి న్లు వేసినట్లు ఆమె తెలిపారు. ఇంకనూ పెంపుడు పెంచుతున్న కుక్కలకు ఉచిత వ్యాక్సి న్లు వేయించని వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో పెంపుడు కుక్కల యాజమానులకు సలహాలు, సూచనలు, జాగ్రత్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది రామకృష్ణ, రాధాకృష్ణ, మోసిన్, గోపాలమిత్రలు, పశుమిత్రలు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి పంచాయతీ కార్మికుల ధర్నా



నిరవధిక సమ్మె ఆంధోళనకు నేలకొండపల్లి మండల సిపిఎం నాయకుడు ఏటుకూరి రామారావు, మండల సిఐటియు నాయకుడు పగిడికత్తుల నాగేశ్వరరావు, ఐఎఫ్‌టియు పాలేరు ఏరియా కార్యదర్శి పగిడికత్తుల రామదాసు, మండల సిపిఐ సహాయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, జిల్లా కాంగ్రేస్ నాయకురాలు రామసహాయం మాధవిరెడ్డి, మండల కాంగ్రేస్ పార్టీ నాయకులు మామిడి వెంకన్న, ఎంపిటిసి మెంబర్ బొడ్డు బొందయ్య, ఈవూరి శ్రీనివాసరెడ్డి, మంగాపురంతండా గ్రామ సర్పంచ్ భూక్య సుధాకర్‌లు తమ మద్దతుతో సంఘీభావంను తెలిపారు. ఈ ధర్నా, నిరవధిక



సమ్మె ఆంధోళనలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ అధ్యక్షుడు లిక్కి రామారావు, ఉపాధ్యక్షులు ములుగు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి జార్జి, కార్యదర్శి పొట్టపింజర బాబు, కోశాధికారి వాసిపల్లి అనిత, ప్రఛార కార్యదర్శి ఎస్‌కే.మస్తాన్, సభ్యులు సుధాకర్, వీరబాబు, వంగూరి నాగరాజు, బచ్చలకూరి వెంకటేశ్వర్లు, ఉపేందర్, చిలకల వీరభద్రం, నూకల శ్రీకాంత్, ఎస్‌కే.ఉస్మాన్, సూరేపల్లి గురుస్వామి, తోళ్ళ వీరబాబు, ఎస్‌కే.సైదులు తదితరులు పాల్గొన్నారు.

**నేలకొండపల్లి, జూలై 6 ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ కార్మికులు అందరినీ పర్మినెంట్ చేయాలని, వేతనాలు పెంచాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, గ్రామ పంచాయతీ సిబ్బంది అందరికి హెల్త్‌కార్డులు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికులు గురువారం నేలకొండపల్లి లోని మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా ఆంధోళన నిర్వహించారు. తమ న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు నినాధాలు చేసారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్మికులు మండల పరిషత్ కార్యాలయం నుంచి పిఎస్సార్ సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఆతర్వాత పిఎస్సార్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన శిభిరంలో రిలే నిరవధిక సమ్మె ప్రారంభించారు. ఈ ధర్నా, ప్రదర్శన, నిరవధిక సమ్మె ఆంధోళనకు నేలకొండపల్లి మండల సిపిఎం నాయకుడు ... (continued in caption text above)

# పోడు భూములకు పట్టాలతో గిరిజనుల జీవితాలలో ఆనందపు వెలుగులు

## ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ

**కామేపల్లి, జూలై 6 ప్రభాతవార్త:** పోడు భూములకు తెలంగాణ సర్కార్ సిఎం కెసిఆర్ నేతృత్వంలో పట్టాలు ఇవ్వడంతో గిరిజన రైతుల జీవితాలలో ఆనందపు వెలుగులు విరజిల్లుతున్నాయని ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ అన్నారు.కామేపల్లి మండలం రామకృష్ణాపురం పంచాయితీ పరిధిలోని శ్రీరాంనగర్ తండాలో పోడు భూములకు పట్టాలను గురువారం పంపిణీ చేశారు.మండలంలోని 5గ్రామ పంచాయితీలకు చెందిన 239లబ్దిదారులకు 622 ఎకరాలకు సంబంధించిన పోడు భూముల హక్కు పత్రాలను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు.అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పోడు సాగుదారులకు పట్టాలు అందించిన ఘనత సిఎం కెసిఆర్‌దే అన్నారు.ఎక్కడ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు



చేస్తుందన్నారు.పోడు పట్టాలను అందించిన ప్రతి రైతుకు రైతుబందు, రైతుబీమా వంటి పథకాలను అమలు చేయనున్నట్లు తెలిపారు.రాష్ట్రంలోని గిరిజనులలో వెలుగులు నింపేందుకు సీఎం కేసీఆర్ పోడు భూములకు హక్కు పత్రాలను అందిస్తూ రైతుబంధు, రైతుభీమా పథకాలను వర్తింపజేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ బానోత్ సునీత, వైస్ ఎంపీపీ అజ్మీర విజయలక్ష్మీ, రైతుబంధు మండల కోఆర్డినేటర్ అంతోటి అచ్చయ్య,రామకృష్టపురం సర్పంచ్ జర్పల రామారావు, ఎంపీడీవో కె.విజయభాస్కర్‌రెడ్డి, తహాశీల్దార్ కోట రవికుమార్,ఎంపివో జివిఎస్, ఏవో బి.తారాదేవి,




పీఏసీఎస్ చైర్మన్ తీర్దాల చిదంబర్‌రావు,పంచాయతీ కార్యదర్శి హట్కర్ పార్వతి, కొత్త లింగాల కోట మైసమ్మ దేవస్దానం అధ్యక్షులు మల్లెంపాటి శ్రీనివాసరావు,రామకృష్ణాపురం బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు హేమ్లు, బన్సీ, శ్రీను, రాందాస్, రామారావు, రాందాస్, పాపారావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఉప సర్పంచ్‌లు, మండల నాయకులు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బానోత్ రాందాస్‌నాయక్, అజ్మీర రాజు, మూడు కృష్ణప్రసాద్, కన్నమాల రాంబాబు, ముప్పల రాము తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాసరావు ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

**కామేపల్లి, జూలై 6 ప్రభాతవార్త:** సిపిఎం సీనియర్ నాయకులు,రైతుసంఘం నేత మల్లెంపాటి శ్రీనివాసరావు ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొంతు రాంబాబు పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు.కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామంలో సీపీఎం సీనియర్ నాయకులు మల్లెంపాటి శ్రీనివాసరావు ద్వితియ వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మల్లెంపాటికి నివాళ్లు అర్పించారు.అనంతరం జరిగిన సభలో



రాంబాబు మాట్లాడుతూ బ్రతికినన్నాలు మంచి కమ్యూనిస్టుగా బ్రతకడమే కాకుండా సమాజ మార్పు కోసం ఎనలేని కృషి చేశారన్నారు.అనేక సంవత్సరాలుగా రైతు సంఘం ఉద్యమంలో పని చేస్తూ ఈ ప్రాంతంలో ఉన్నటువంటి పోడు భూములు, రైతుల సమస్యలపై అనేక ఉద్యమాలలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ, ఇంజం నాగభూషణం,మండల కార్యదర్శి అంబటి శ్రీనివాస్‌రెడ్డి, మండల నాయకులు బాదావ శ్రీనివాస్, ఉప్పతల వెంకన్న, రాయల సత్యనారాయణ, ఆమంచి అంజయ్య, రాయల వెంకన్న, వీరభద్రం, శ్రీనివాస్‌రావు, సతీమణి పద్మ, కూతరు నిర్మల, కృష్ణ, దేవస్థానం చైర్మన్ నివాళులర్పించారు.

## మట్టి అక్రమ రవాణాను అరికట్టాలి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

*మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి*

కామేపల్లి, జూలై 6 ప్రభాతవార్త : కామేపల్లి మండల వ్యాప్తంగా చెరువులు, కుంటలను అక్రమంగా తవ్వి మట్టిని యధేచ్ఛగా అడ్డు.. అదుపు లేకుండా రవాణా చేస్తున్నారని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి గురువారం ఆరోపించారు.ఈ విషయమై ఇరిగేషన్,రెవిన్యూ అధికారులు సత్వరమే స్పందించిఅక్రమ మట్టి రవాణాను అరికట్టాలని డిమాండ్ చేశారు.లేని యెడల ఈనెల 10న ఉదయం 10 గంటలకు కామేపల్లి తహశీల్దార్ కార్యాలయం ఎదుట మండల కాంగ్రెస్ కమిటి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు.బాధ్యులపై చర్యలు తీసుకోవాలని లిఖితపూర్వకంగా విన్నవించిన ఫలితం లేకపోయిందనివిమర్శించారు.ధర్నా కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు,అనుబంధ సంఘాల బాధ్యులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.






## ప్లేట్‌లు, గ్లాస్‌లు పంపిణీ చేసిన కందాళ విజయమ్మ



**నేలకొండపల్లి, జూలై 6 ప్రభాతవార్త:** మంగాపురంతండా, నాచేపల్లి, కొత్తకొత్తూరు, తిరమలాపురంతండా, పైనంపల్లి, రామచంద్రాపురం గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలోని విద్యార్ధినీ, విద్యార్ధులకు గురువారం కందాళ ఫౌండేషన్ ద్వారా ఉచితంగా ప్లేట్‌లు, గ్లాస్‌లను పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి సతీమణి విజయమ్మ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, స్దానిక ఎంపిపి వజ్జ రమ్య, ఏఎంసి ఛైర్మన్ నంబూరి శాంత, పైనంపల్లి పిఏసిఎస్ ఛైర్మన్, డిసిఎంఎస్ డైరక్టర్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, నేలకొండపల్లి పిఏసిఎస్ ఛైర్మన్ కోటి సైదారెడ్డి, మంగాపురంతండా గ్రామ సర్పంచ్ భూక్య సుధాకర్, నాచేపల్లి గ్రామ సర్పంచ్ మందడి రాజేష్, తిరమలాపురంతండా గ్రామ సర్పంచ్ భూక్య సీతమ్మ, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గండు సతీష్, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జ శ్రీనివాసరావు, నంబూరి సత్యనారాయణ, కోటి శ్రీనివాసరావు, గారపాటి నర్సింహరావు, కమదనపు ప్రవీణ్, మారగాని పద్మారావు, మాదాసు ఆదాం పాల్గొన్నారు.



## 11వ రోజుకు పార్టు టైమ్ స్వీపర్‌ల దీక్ష

**నేలకొండపల్లి, జూలై 6 ప్రభాతవార్త:** తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండలం లోని వివిద ప్రభుత్వ పాఠశాలల పార్టు టైమ్ స్వీపర్‌లు నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు చేపట్టిన నిరసన నిరాహారదీక్ష గురువారం నాటికి 11వ రోజుకు చేరింది. ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న పార్టు టైమ్ స్వీపర్‌లను ఫుల్ టైమ్ స్వీపర్‌లుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.27వేలు ఇవ్వాలని, జీవో నెంబర్ 45 ప్రకారం తొలగించిన స్వీపర్‌లను తిరిగి విధులలోకి తీసుకోవాలని, మృతి చెందిన స్వీపర్‌లకు చెందిన కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని వారు నినాధాలు చేస్తూ డిమాండ్ చేసారు. ఈ నిరసన నిరాహారదీక్షకు రాష్ట్ర కాంగ్రేస్ నాయకురాలు రామసమయం మాధవిరెడ్డి మద్దతుతో సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల పార్టు టైమ్ స్వీపర్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్.ఇమాంఖాదర్, నాయకులు జి.రాంబాబు, బాల్య, కొండా బిక్షం, రాములు, ఎస్‌కే.లాలు, పి.నర్సింహరావు, పుల్లయ్య, ఎస్‌కే.హుస్సేన్, సుఖ్యా పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

**తుర్కపల్లి, ప్రభాతవార్త :** తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన బిజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పడాల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు ఘనంగా గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ చౌరస్తా నుండి జేఎం ఫంక్షన్‌హాల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి ఆయనను సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిజేపీ మండల పార్టీ అధ్యక్షులు కొక్కొండ లక్ష్మీనారాయణగౌడ్, జిల్లా అధికార ప్రతినిధి డొంకన రాజుగౌడ్, నాయకులు పడాల శ్రీనివాస్ అడ్వకేట్, ఆకుల రమేష్, ఆకుల సైదులు, గోనె కృష్ణ, తూటి లక్ష్మయ్య, కోట విజయ్, సోమొల్ల కర్ణకర్, జక్కుల వెంకటేష్‌యాదవ్, ర్యకల రమేష్, వంగరి నారాయణ,

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం

-గిరిజనులకు పోడు పట్టాలు గొప్ప వరం

-ముఖ్యమంత్రి కేసీఆర్ గిరిజనులకు దేవుడు

- ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు



మణుగూరు, ప్రభాతవార్త, జులై06ః గిరిజనులకు పోడు పట్టాలు గొప్ప వరం అని, జల్ జంగిల్ జమీన్ కొమురం భీం పోరాటానికి ఫలితం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌తో సాధ్యమైందని, ఈ పోడు ఫలాలను ప్రజలకు అదించేందుకే తాను పార్టీ మారానని, ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన ఆయన గురువారం మణుగూరు హనుమాన్ ఫంక్షన్ హాల్ నందు గిరిజనులకు పోడుపట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గిరిజనులకు సాగు చేసుకుంటున్న పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వడంతో పోడు సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందన్నారు. పోడు పట్టాల పంపిణీతో గిరిజనుల్లో సంతోషం నిండిందన్నారు. దశాబ్దాల కల నెరవేరడంతో ఆనందంతో అంతట సంబురాలు చేసుకుంటున్నారని అన్నారు. నిరుపేద గిరిజనులు పోడు ఫలాలను ప్రజలకు అదించేందుకే తాను పార్టీ మారానని, ఇచ్చిన మాట సీఎం కేసీఆర్ నిలబెట్టుకుని గిరిజనులకు దేవుడు అయ్యారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పోడు సాగు చేసుకుంటున్న గిరిజనులకు హక్కు పత్రాలు ఇచ్చి గొప్ప గౌరవం నిలబెట్టిందన్నారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వడంతోపాటు ఈ విషయంలో రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేసిందన్నారు. మండలంలో 845 మంది పోడు రైతులకుగాను 1609 ఎకరాలు సంభందించిన పోడు పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ పోడు రైతులకు పట్టాలు అందించి సాగుకు రైతు బంధు అవకాశం కల్పించడం అభినందనీయమని అన్నారు. పోడు భూముల్లో వ్యవసాయం సాగు చేసుకుంటున్న గిరిజనులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని, ఇచ్చిన మాట ప్రకారం పట్టాలు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎంపీపీ కారం విజయకుమారి, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, ఏడీఏ తాతారావు, ఎంపీడీవో చంద్రమౌళి, తహశీల్దార్ నాగరాజు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

అదనపు కలెక్టర్ స్నేహలత

ఖమ్మం, జులై 6, ప్రభాతవార్త ః మన ఊరు మన బడి కార్యక్రమంలో చేపట్టిన పాఠశాలల అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి అన్నారు. గురువారం ఐడిఓసీలోని సమావేశ మందిరంలో అధికారులతో మన ఊరు మన బడి ప్రత్యేక అభివృద్ధి నిధులు, బీసీలకు ఆర్థిక సహాయంలపై సమీక్షించారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో మండలం వారిగా చేపట్టిన పనులు, పూర్తి అయ్యి పున: ప్రారంభం అయిన పాఠశాలలు, ఇంకనూ పూర్తి కాని పనుల పూర్తికి చాలా సమయం తీసుకున్నట్లు రోజు వారి పర్యవేక్షణ చేసి పనుల పూర్తికి చర్యలు తీసుకోవాలని అన్నారు. మండల కేంద్రంలో మంచి వాల్ పెయింటింగ్‌కి అనువుగా ఉన్న పాఠశాలలు గుర్తించి, ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. వాల్ పెయింటింగ్ పనులను స్థానిక సంస్థల ద్వారా చేపట్టాలన్నారు. ప్రత్యేక అభివృద్ధి నిధుల విషయమై ప్రతి గ్రామ పంచాయితీకి రూ. 10లక్షల పనులకు సంబంధించి చర్యలు చేపట్టాలన్నారు. పనుల ప్రారంభానికి సమస్యలు ఉంటే, సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించాలన్నారు. బీసీలకు రూ లక్ష ఆర్థిక సహాయానికి సంబంధించి వచ్చిన దరఖాస్తుల పరిశీలన త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అర్హుల జాబితా సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో అప్పారావు, డీఆర్డీఓ విద్యాచందన, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి జ్యోతి, డివిజనల్ పంచాయితీ అధికారులు, ఎంపీడీవోలు, మండల విద్యాధికారులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ పై ముందస్తు చర్యలు తీసుకోవాలి

వైద్యాధికారులు సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ స్నేహలత



ఖమ్మం, జూలై 06, ప్రభాతవార్త ః డెంగ్యూ వ్యాధి నివారణ ముందస్తు చర్యలపై గురువారం ఐడీఓసీలోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..... విద్యాశ్శాఖ, మున్సిపల్, రెవిన్యూ, పంచాయితీరాజ్, ఐసీడీఎస్, డీఆర్డీఏ తదితర లైన్ శాఖలు డెంగ్యూ నియంత్రణకై సమన్వయంతో పనిచేయాలన్నారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు మలేరియా, మెదడువావు, చికెన్‌గున్యా, డెంగ్యూ, బోధకాలు మొదలైన వ్యాధులు వ్యాపిస్తున్న ప్రధానంగా డెంగ్యూ వ్యాధి నిర్మూలన మన అందరి బాధ్యతని, డెంగ్యూవ్యాధి నిర్మూలనలో అందరూ భాగస్వామ్యం కావాలని ఆమె అన్నారు. వర్షాకాలం కాబట్టి సీజనల్ వ్యాధుల పట్ల డెంగ్యూ వ్యాధి పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకొని నివారణ చర్యలు చేపట్టాలన్నారు. గ్రామంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందితో పాటు ఐకేపీ సిబ్బంది, అంగన్వాడీ టీచర్ ప్రతి చోట కనిపించాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో మెప్మా సిబ్బంది ఇంటింటికి వెళ్ళి అవగాహన కల్పించాలన్నారు. అధికారులు, సిబ్బంది విధుల్ని పర్యవేక్షణ చేయాలన్నారు. డెంగ్యూ వ్యాధి నివారణ చర్యల్లో భాగంగా ఇంటి సభ్యులను భాగస్వామ్యం చేసి నీటి నిల్వలు లేకుండా దోమలు వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. డ్రైడేని పక్కదిగా చేపట్టాలని, డ్రై డే రోజు డ్రమ్ములు, నీటి పాత్రలలో ఉన్న నీటిని పారవేసి వాటిని శుభ్రపరచుకోవడం, లార్వాలు లేకుండా జాగ్రత్తలు పాటించడం, నీటి ట్యాంకులు, నీటి స్టోరేజ్ పాత్రలు శుభ్రంగా ఉంచడం , దోమతెరలు వాడడం అలవాటు చేయాలన్నారు. పాఠశాలలు, హాస్టల్స్ లో దోమల పవ్పూర్తి నివారణ చర్యలు చేపట్టడానికి ఎంఈవోలు కార్యక్రమంలో భాగస్వామ్యం అయి, పాఠశాలలు పరిసరాలు పరిశుభ్రంగా, టాయిలెట్లు, వాస్ రూమ్‌లు శుభ్రంగా ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా॥ మాలతి సమన్వయ సమావేశంలో పాల్గొన్న అధికారులకు డెంగ్యూ నివారణ చర్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో అప్పారావు, డీఆర్డీవో విద్యా చందన, జిల్లా సంక్షేమ అధికారిణి జి జ్యోతి, ప్రోగ్రాం అధికారి డా॥ సైదులు, ఇన్‌చార్జ్ డెమో సాంబశివరెడ్డి, ఎంపీడీవోలు, డివిజనల్ పంచాయితీ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, మెడికల్ ఆఫీసర్లు, ఎంఈవోలు, ఎంఎవోలు, సీడీపీవోలు, సీఆర్‌పీలు, ఏపీఎంలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## సిబ్బందికి యూనీఫాం పంపిణీ చేసిన కలెక్టర్

కొత్తగూడెం, జూలై 6 - ప్రభాతవార్త: కలెక్టరేట్‌లో విధులు నిర్వహిస్తున్న జమేదార్, ఆఫీస్ సబార్డినేట్స్, డ్రైవర్లకు అందరికీ యూనీఫాం మంజూరైంది. ఈ యూనీఫాంను కలెక్టర్ అనుదీప్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగ నాల్గవ తరగతి యూనీయన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఆర్వో అశోక్ చక్రవర్తి, పరిపాలన అధికారి గన్యా నాయక్, అజ్మీరా రాంరవి, నరసింహా, చిన్న వెంకటేశ్వర్లు, తాజుద్దీన్, గౌతమ్ శివ, యాకూబ్, లాలయ్య, నరసింహారావు, ఉదయ్‌కుమార్, దినేష్‌లు పాల్గొన్నారు.

## నాలుగు నెలల్లో 76 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ల నిర్మాణం పూర్తి చేయాలి

- ఈ ఏడాది చివరి నాటికి 300 మెగావాట్లు చేరుకోవాలి : సింగరేణి సీఎండీ శ్రీధర్



కొత్తగూడెం, జూలై 6 - ప్రభాతవార్త: సింగరేణి సంస్థ ఈ ఏడాది చివరి నాటికి సోలార్ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని 300 మెగావాట్లకు చేరుకోవాలని, మొదటి దశలో మిగిలిన 76 మెగావాట్ల ప్లాంట్ల నిర్మాణాన్ని వీలైనంత త్వరితగతిన పూర్తి చేయాలని సీఎండీ శ్రీధర్ అన్నారు. గురువారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో జరిగిన ఎస్టీపీపీ, సోలార్ విద్యుత్ సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. మొదటి దశలో 300 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ల నిర్మాణాన్ని చేపట్టాలని నిర్ణయించగా, వీటిలో 5 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ సహా మొత్తం 224 మెగావాట్ల ప్లాంట్ల నిర్మాణం పూర్తి అయి ఉత్పత్తి జరుగుతోందని, మిగిలిన 76 మెగావాట్లను ఈ ఏడాది నవంబర్‌లోగా పూర్తి చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. మంచిర్యాల జిల్లా చెన్నూరులో చేపట్టనున్న 11 మెగావాట్ల, కొత్తగూడెంలో చేపట్టనున్న 10.5 మెగావాట్ల ప్లాంట్లను ఈ సెప్టెంబర్‌లోగా పూర్తి చేయాలన్నారు. రామగుండం ఓసీ1 ఓవర్ బర్డెన్ డంప్‌పై చేపట్టే 22 మెగావాట్లను అక్టోబర్‌లోగా, కొత్తగూడెంలో చేపట్టే 22.5 మెగావాట్లను నవంబర్‌లోగా పూరినత చేయాలని స్పష్టం చేశారు. ఎస్టీపీపీ జలాశయంలో చేపట్టనున్న 15 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్‌లో ఇప్పటికే 5 మెగావాట్లు పూర్తి కాగా మిగిలిన 10 మెగావాట్లను ఈ డిసెంబర్‌లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షలో సీటీసీ సంజయ్ కుమార్ సుర్, జీఎం ఎస్టీపీపీ డీవీఎస్ఎస్ఎన్ రాజు, జీఎం సోలార్ జానకీరాం, చీఫ్ ఆఫ్ పవర్ ఎన్వీకే విశ్వనాథరాజు, ఏజీఎం సివిల్ కేఎస్ఎన్ ప్రసాద్, ఏజీఎం సుధాకర్‌లు పాల్గొన్నారు.

## జూనియర్ ఇంటర్మీడియట్ మిగిలిన సీట్ల భర్తీ కొరకు స్పాట్ కౌన్సిలింగ్

-ఐటిడీఏ పివో గౌతమ్‌పోట్రు



భద్రాచలం ప్రభాతవార్త: 2023-24 విద్యా సంవత్సరానికి భద్రాద్రికొత్తగూడెం, ఖమ్మం జిల్లాలోని గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరంలో జూనియర్ ఇంటర్మీడియట్ మిగిలిన సీట్ల భర్తీ కొరకు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పొట్రూ ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఆసక్తిగల విద్యార్థులు, ఇటీవల పదవ తరగతి విద్యాసంవత్సరం పూర్తయిన అభ్యర్థులు తప్పకుండా తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఈనెల 10వ తేదీన ఉదయం 9 గంటలకు బాలికలకు, మరియు 11వ తేదీ ఉదయం 9 గంటలకు బాలురకు స్పాట్ కౌన్సిలింగ్ గిరిజన భవనం ఐటిడిఏ భద్రాచలం వద్ద అడ్మిషన్ ప్రక్రియకు హాజరుకావాలని, ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరుతూ, నియమ నిబంధనలకు లోబడి సీట్లు కేటాయించబడునని, ఇతర సమాచారం కొరకు సంప్రదించు ఫోన్ నెంబర్లు 9573685428, 9182552138, 9550730261 ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవాలని ఆయన కోరారు.